వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 14, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## ప్రతి ఒక్కరు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య 16లో..

# వరిపైర్లకు.. అగ్గి తెగుళ్ళ

2లో..

గగ్గోలు పెడుతున్న రైతులు

వాతావరణంలో మార్పు అంటున్న అధికారులు

మందులు పిచికారీ చేసినా అదుపులోకి రాని తెగులు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ప్రతి ఏటా రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఒక దశలో వ్యవసాయం భారంగా పరిణమించడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకవైపు తెగుళ్లు, మరో వైపు విద్యుత్ కోతలు రైతుల పాలిట శాపంగా పరిణమించాయి. జనం మూడు పూటలా అన్నం తింటున్నారంటే వెనుక రైతన్న శ్రమ వెలకట్టలేనిది. దేశానికి వెన్నుముక రైతు అని అంటారు. ఈ నేపథ్యంలో ఆరుగాలం కష్టించి వరి పంట పండిస్తూ అందరికీ ఆహార ధాన్యాలను అందిస్తున్న రైతు ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిబంధకంతో నష్టపోతున్నాడు. దేశంలో నూటికి 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న సంగతి తెలిసిందే.



# యథా లీడర్.. తథా క్యాడర్



2లో..

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కాదు.. కబ్జారెడ్డి..!!

కబ్జారెడ్డిని మేపుతున్న కేసీఆర్

బొంకుడు మాటలు చెప్పే అలవాటు కేసీఆర్‌కే ఉంది

వైఎస్ఆర్ ఎక్కడ.. కేసీఆర్ ఎక్కడ..?

వైఎస్ఆర్ మాట పలికే అర్హత కేసీఆర్‌కు లేదు

రేవంత్‌రెడ్డి పాదయాత్ర పేరును భ్రష్టు పట్టిస్తున్నారు..!

రేవంత్ పిలక కేసీఆర్ చేతిలో ఉంది..?

వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : యదా లీడర్... తధా క్యాడర్... జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కాదని కబ్జారెడ్డి అని, కబ్జారెడ్డిని కేసీఆర్ మేపుతున్నారని ప్రజాప్రస్థానం కార్యక్రమంలో వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల ఆరోపించారు. 235వ రోజు ప్రజాప్రస్థానం పాదయాత్ర కార్యక్రమంలో సోమవారం భాగంగా జనగామ బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈసభలో షర్మిల మాట్లాడుతూ యదా లీడర్.. తథా క్యాడర్.. కేసీఆర్ లెక్కనే ఈయన బ్యాచ్ కూడా పచ్చి అబద్దాలు అని, ప్రజలు పబ్లిక్‌గా బీఆర్ఎస్ నేతల కబ్జాల గురించి మైకుల్లో చెపుతున్నారని ఆరోపించారు. దారిలో వస్తుంటే ఎమ్మెల్యే పాలన గురించి అడిగితే ఈయన కబ్జారెడ్డి అని ప్రజలే చెబుతున్నారని, దాదాపు 500ఎకరాల కబ్జా పెట్టాడట అని, కేసీఆర్‌కు ఒక ఫామ్ హౌజ్ ఉంటే ఈయనకు మూడు ఫామ్‌హౌజ్‌లు అంట అని ఆరోపించారు.

## నష్టపరిహారం కాదు.. నష్టం జరుగకుండా చూసుకోవాలి

రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరు రంగారావు



16లో..

మహబూబాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు మంజురి చేయాల్సింది నష్టపరిహారం కాదని, నష్టం జరుగకుండా ముందస్తు చర్యలే మేలని ప్రజల సహకారం అందిస్తే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరు రంగారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశపు హాలులో విద్యుత్ నియంత్రణ మండలి సమీక్షలో విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి నిర్వహించారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం



16లో..

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి నిర్వహించారు.

## గిరిజనుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త: గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి వచ్చిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని పీఓ అంకిత్ అధికారులను ఆదేశించారు.



8లో..

# వరి పైర్లకు అగ్గి తెగులు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధానంగా గ్రామాల్లో అధిక శాతం వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో పరిస్థితులు అనుకూలించకపో వడంతో వ్యవసాయం భారంగా పరిణమిం చిందని, పెట్టుబడులు పెట్టలేకపోతున్నామని, చివరకు అప్పుల పాలై భూములను అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు అంటున్నారు. ఈ ఏడాది యాసంగిలో కొందరు రైతులు ఆలస్యంగా వరి సాగు చేయడంతో వాతావరణంలో మార్పు ఫలితంగా అగ్గి తెగులు సోకింది. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. నివారణ చర్యలు చేపడుతున్నప్పటికీ తెగులు అదుపులోకి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజులుగా మంచు తీవ్రంగా కురుస్తుంది. ఆ తరువాత ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పుల ఫలితంగా రోజు రోజుకు అగ్గి తెగులు వరి పైర్లకు వ్యాపిస్తుంది. పాలుపోని స్థితిలో రైతులు నివారణ చర్యల నిమిత్తం అధికారుల వద్దకు పరిగెడుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. అయినప్పటికీ పూర్తి స్థాయిలో అదుపులోకి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. వాతావరణ పరిస్థితుల ప్రకారం యూరియా, ఎరువులు తగిన మోతాదుల్లో వాడాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. అధికారుల సూచనలు తీసుకున్న తరువాతనే నివారణ మందులను పిచికారీ చేయాలని పేర్కొంటున్నారు. అగ్గి తెగులును గుర్తించి ట్రైసైక్లోజెన్ మందును పిచికారీ చేయాలని, ఏ మోతాదులో మందును పిచికారీ చేయాలో రైతులకు సూచిస్తున్నారు.

వ్యవసాయ బోర్లు, బావుల కింద అదునులోనే యాసంగిలో వరి సాగు చేశారు. అక్కడ అంతగా ఇబ్బంది లేదు. సాగర్ ఎడమ కాలువ కింద ఆలస్యంగా వరి సాగు చేయడంతో ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులు ఫలితంగా అగ్గి తెగులు వ్యాప్తి ఊపందుకుంది. అధికారులు కూడా గ్రామాల్లో క్షేత్ర పర్యటన నిర్వహిస్తూ రైతు వేదికల్లో సదస్సులు నిర్వహించి తెగుళ్ల నివారణ చర్యలను సూచిస్తున్నారు. ఎకరానికి రూ. 10-15 వేలు పెట్టుబడి పెట్టినప్పటికీ పొట్ట దశలో ఉన్న వరి పైర్లకు అగ్గి తెగులు సోకడంతో పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. విచక్షణారహితంగా మందులను పిచికారీ చేస్తే పంట మరింత దెబ్బతినే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలో పాలుపోని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ యాసంగిపై రైతులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేసినప్పటికీ మేలు రకం వరి విత్తనాలను కొనుగోలు చేసుకుని వరి సాగు చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా మరో వైపు విద్యుత్ కోతలు కూడా తీవ్రమయ్యాయి. వ్యవసాయ బోర్లు, బావులకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా సక్రమంగా ఇవ్వకపోవడంతో వరి పైర్లు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళనలు కూడా చేపడుతున్నారు. పలు మండల కేంద్రాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల ముందు రైతులు ధర్నాలు కూడా చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులు తమ చేతిలో ఏమీ లేదంటూ చేతులు దులుపుకోవడంతో రైతులు సందిగ్ధంలో పడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆశించిన పంట దిగుబడి వస్తుందా అనేది రైతుల్లో ప్రశ్నార్థకంగా మిగిలింది. పెట్టిన పెట్టుబడి కూడా పూడదదంటున్నారు. రోజు రోజుకు వ్యవసాయ కనెక్షన్లు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ కోతలు రైతులకు శాపంగా పరిణమించింది. ఒక వైపు అగ్గి తెగులు, మరో వైపు విద్యుత్ కోతలు ఈ యాసంగిలో రైతులను తీవ్రంగా దెబ్బతీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# యథా లీడర్.. తథా క్యాడర్

(మొదటి పేజీ తరువాయి..)

ఈ కబ్జారెడ్డి ఏ భూమిని వదలడట అన్ని భూములు మాయం చేస్తాడట అన్నారు. ఈయన ఒకప్పుడు చైన్‌మెన్‌గా ఉద్యోగం చేసేవాడట అని, కొలతలు వేసే ఉద్యోగం చేసి రెవెన్యూ శాఖలో అన్ని లొసులుగులు కనుక్కొన్నాడని, ముస్లిం భూములు, గిరిజన భూములు, చెరువులు అన్ని కబ్జాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈయన కబ్జాకోర్ అని తాను చెప్పడంలేదని ఏకంగా ఒక మహిళా ఐఎఎస్ రిపోర్టు ఇచ్చిందని, కబ్జాచేస్తే ఎవరినైనా వదలనని చెప్పిన కేసీఆర్ మరి ఈయన కబ్జా చేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కబ్జారెడ్డిమీద చర్యలు తీసుకోవాల్సింది పోయి ఐఎఎస్ అధికారినే ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. ఈ కబ్జారెడ్డి అన్నాడట జై కేసీఆర్ అనకపోతే ప్రభుత్వ పథకాలు ఇవ్వమని అన్నారట, ప్రభుత్వ పథకాలపై ఈయన పెత్తనం ఎమిటని ప్రశ్నించారు. సిగ్గులేకుండా దేవాదుల మేమే కట్టాం అంటున్నారు. చెరువులు నింపి మేమే నీళ్ల ఇచ్చాం అని చెప్తే ఎలా..? వైఎస్ఆర్ దేవాదుల నీళ్లను జనగామ వరకు తీసుకవచ్చారని తెలిపారు. ఇల్లుకట్టిన వాడు ఒకడైతే పూలు కట్టినవాడు నేనే కట్టాను అన్నాడట అని ఎద్దేవా చేశారు.

## బొంకుడు మాటలు చెప్పిన చరిత్ర కేసీఆర్‌ది..:

నిస్సిగ్గుగా కేసీఆర్ అసెంబ్లీలో నిలబడి వైఎస్ఆర్ మీద వ్యాఖ్యలు చేశాడని, వైఎస్ఆర్ బొంకుడు మాటలు చెప్పే అలవాటు ఆయనకు లేదని కేసీఆర్‌కే ఉందని, పథకాలు పేరుచెప్పి బొంకుడు మాటలు చెప్పింది నువ్వుకాదా అని ప్రశ్నించారు. మహానేత వైఎస్ఆర్ ఎక్కడా నువ్వెక్కడా..? నీకు వైఎస్సార్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని షర్మిల విమర్శించారు. వైఎస్ఆర్ కట్టిన ప్రాజెక్టుల్లో నీళ్లేరానట్లు చెప్పాడని, ఈయన కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు లో నీళ్ల వస్తున్నాయట.. అని దుయ్యబట్టారు. కాళేశ్వరం నీళ్ల చూసి జనాలు డ్యాన్స్‌లు వేస్తున్నారట అని చెప్పుకుంటున్న కేసీఆర్ నిజానికి డ్యాన్స్‌లు వేసేది మీరే.. మీ పాలన చూసి మరే ఫామ్‌హౌజ్‌లో డ్యాన్స్‌లు వేశారని విమర్శించారు. వైఎస్ఆర్ జలయజ్ఞం ద్వారా తెలంగాణలో 33ప్రాజెక్టులు తలపెట్టాడని, 18మేజర్ ప్రాజెక్టులు, 12మీడియం ప్రాజెక్టు పనులు వైఎస్ఆర్ ప్రారంభించారన్నారు. ఎస్ఆర్ఎస్‌పీ, ఎల్లంపల్లి, దేవాదుల, ప్రాణహిత-చేవెళ్ల, దుమ్ముగూడెం, కల్వకుర్తినత, భీమా, నెట్టెంపాడు, ఇలా చెప్పే ఎన్నో ప్రాజెక్టులు ఉన్నాయని, వైఎస్ఆర్ ఉన్నప్పుడే 80శాతం పనులు పూర్తయ్యాయని, ఇప్పుడు మిగిలిన 20శాతం పనులను కేసీఆర్ పూర్తిచేయలేదని, నిజానికి బొంకుడు మాటలు చెప్పింది కేసీఆర్ అని విమర్శించారు. 2015లో అసెంబ్లీలో నిలబడి మీరుచెప్పింది బొంకుడు మాటలు కాదా అన్నారు. ఆరోజు 8500కోట్లు ఖర్చు చేస్తే 16ప్రాజెక్టులు పూర్తిచేయవచ్చునని బొంకారని, బొంకుడు మాటలు చెప్పింది నువ్వుకాదా అని ప్రశ్నించారు. వైఎసార్‌కు బొంకుడు మాటలు చెప్పే అలవాటు లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి 18లక్షల ఎకరాలకు నీళ్ల అని చెప్పి ఎన్ని ఎకరాలకు నీళ్ల ఇచ్చారో మీకే తెలియదన్నారు. 50వేల ఎకరాలకు నీళ్ల ఇవ్వని మీరు 1లక్షా 50వేల ఎకరాలకు నీళ్ల ఇచ్చామని బొంకుడు మాటలు చెప్పింది మీరు కాదా అన్నారు. వైఎస్ఆర్ మాట ఇస్తే ప్రాణాలు సైతం పోవాల్సిందేనన్నారు. వైఎస్ఆర్ మాట పలికే అర్హత కేసీఆర్ లేదన్నారు. కేసీఆర్‌ను హెచ్చరిస్తున్నానని ఇంకోసారి వైఎస్ఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తరిమికొడతాం అన్నారు. హామీలు ఇచ్చి నెరవేర్చకుండా బొంకుడు



మాటలు చెప్పిన చరిత్ర కేసీఆర్‌ది అని, రుణమాఫీ అని, ఇంటికో ఉద్యోగం అని, సున్నావడ్డీకే రుణాలు అని చెప్పింది నువ్వుకాదా అని ప్రశ్నించారు. జనగామ ఒకప్పుడు కరువు ప్రాంతమని, వలసలుపోయే ప్రాంతమని, ఎకరా పదివేలు పలకని ప్రాంతం అని, పాదయాత్రలో అన్నిచూశాడని, దేవాదుల ప్రాజెక్టు కట్టాడని, దేవాదులతో ఇక్కడ పన్నెండు రిజర్వాయర్లు నింపాడని, దీంతో జనగామ బంగారం అయ్యిందన్నారు. రిజర్వాయర్లు నింపడంతో భూగర్భజలాలు పెరిగాయని, జనగామ భూములకు ఈరోజు ఇంత ధర పలుకుతుందంటే వైఎస్ఆర్ కారణం అన్నారు. ఇదే జనగామ పట్టణానికి తాగునీరును చీటకోడూరు రిజర్వాయర్ కట్టించి ఇంటింటికి అందించారన్నారు. ఇక రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్నాడో దొంగ యాత్ర చేస్తున్నాడో ఎవరికి అర్థం కావడం లేదని, పాదయాత్ర పేరును ఆయన భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి ఏ యాత్ర చేస్తున్నాడో వారి పార్టీ నేతలకే అర్థం కావడం లేదని ఆరోపించారు. ఓటుకు నోటుకేసులో దొరికి దొంగ రేవంత్‌రెడ్డి పిలక కేసీఈఆర్ చేతిలో ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ టీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ముత్యాలమ్మ గుడికి బోరు వితరణ

## -కైపు నల్లపిచ్చిరెడ్డి జ్ఞాపకార్థంగా ఏర్పాటు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మొరంపల్లి బంజరు గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద అదే గ్రామానికి చెందిన కైపు నల్ల పిచ్చిరెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుటుంబసభ్యులకు బోరు వేయించి భక్తులకు మంచినీటి దాహాన్ని తీరార్చు. సుమారు రూ.80వేల వరకు ఖర్చు చేసి భక్తులకు అండగా నిలబడేందుకు వారి కుటుంబసభ్యులు బోర్‌ను ఏర్పాటు చేయడంపై గ్రామపంచాయతీ ప్రజలు అభినందించారు. సోమవారం సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి బోరును ప్రారంభించారు. ఆలయ అభివృద్ధిలో భాగాస్వాములైన నల్లపిచ్చిరెడ్డి కుటుంబసభ్యులు ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో బోరును ఏర్పాటు చేసి భక్తులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కైపు కొండమ్మ, గ్రామస్తులు మూల వెంకట్రామిరెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డిలు, వేముల సురేష్, పుట్టి రాజేష్, మారం బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీ.ఐ



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

మహాశివరాత్రి సంరద్భంగా మండల పరిధిలోని మోతే పట్టినగర్, మోతిగడ్డ వీరభద్రస్వామి దేవాలయం నందు జరుగు జాతర ఏర్పాట్లను పాల్వంచ సీ.ఐ నాగరాజు, స్థానిక ఎస్సై సంతోష్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జాతరకు రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, దేవాలయం కార్యనిర్వహణాధికారిసుదర్శన్, పాల్గొన్నారు.

# విజయవంతమైన నేత్రవైద్యశిభిరం


**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని పాత ఎల్ఐసీ రోడ్డులో గల ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ శరత్ మ్యాక్సివిజన్ ఐ ఆసుపత్రి వైద్యులతో హెల్త్ కార్డు కలిగిన వారికి కంటి పరీక్షలు నిర్వహించి కేటారాక్ట్ కలిగిన వారిని గుర్తించి వారిని సోమవారం వ్యానులలో తీసుకువెళుతున్నారని ఆల్‌పెన్షన్ భద్రాచలం డివిజన్ కమిటీ అద్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్‌వీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రికి తీసుకెళ్లిన వారిని ఉచిత రవాణా, వసతి, భోజన సౌకర్యం, మందులు ఉచితంగా మందులు పంపిణీ చేయబడుతాయని అన్నారు. ఈ వైద్యపరీక్షలు నిర్వహించిన వారిలో వైద్యులు ప్రవీణ్, సురేష్, ఆమోఘ్ తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో కళాకారులు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని కళాకారులు విజయనగరం జిల్లా శ్రీదేవీ డ్రామా కంపెనీ పల్సర్ బైక్ సినీ సింగర్ రమణ,వారి బృందం వారిచే రేలా రేలా సినీ ఫోక్ సాంగ్స్ శ్రీదేవీ డ్రామా కంపెనీ ఫ్రేం పల్సర్‌బైక్ ఝాన్సీ, రమేష్ మాస్టర్ ఆధ్వర్యంలో బాలు రైడర్స్ అనే డ్యాన్స్ హంగామా,గాయకుడు వారు సోమవారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అదికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు దేవస్థానం ప్రాంగణంలోని శ్రీలక్ష్మితా యారమ్మ వారి సన్నిధిలో శాలువాలతో సత్కరించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కాగా ముందుగా వీరికి భద్రాచలం వాస్తవ్యుడు కొండపల్లి నవీన్‌కుమార్ ఘనస్వాగతం పలికారు.



# సిమెంట్ ట్యాంకర్‌ను ఢీ కొట్టిన ఇసుక లారీ

**లారీ డ్రైవర్ మద్యం సేవిడంతోనే ప్రమాదం**

మంగపేట ఫిబ్రవరి13, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురంలో సిమెంట్ ట్యాంకర్‌ను ఇసుక లారీ ఢీ కొట్టడంతో రెండు లారీలు ధ్వంస మయ్యాయి. ఇద్దరు డ్రైవర్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఇసుక లారీ డ్రైవర్ అతిగా మద్యం సేవించి వేగంగా లారీ నడపడంతో ఈప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు. సోమవారం సాయంత్రం ఏటూర్‌నాగారం వైపు వెళ్తుతున్న సిమెంట్ ట్యాంకర్‌ను మంగపేట వైపు వెళ్తుతున్న ఇసుక లారీ ప్రక్క నుండి ఢీ కొట్టడంతో ట్యాంకర్‌కు ఉన్న ముందు బాగం, ఆయిల్ ట్యాంక్ ధ్వంసమైంది. ఇసుక లారీ ముందు బాగం ధ్వంసం కాగా ఇద్దరు లారీ డ్రైవర్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. ఇసుక లారీ డ్రైవర్ అతిగా మద్యం సేవించి లారీని నడపడంతో ఈప్రమాదం జరిగిందని అక్కడ చూసిన వారు పేర్కొంటున్నారు. ఇసుక లారీలు అద్దూ అదుపూ లేకుండా గ్రామాల్లో నుండి అతి వేగంగా ప్రమాదకరంగా వెళ్తుతున్నాయి దీనితో నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా అధికారులు పట్టించు కోవడం లేదు.



నకిలీ వేబిల్లులతో ఓవర్ లోడ్‌తో ఇసుకను అక్రమంగా లారీల్లో తరలిస్తున్నారు. వాటిమీద నిఘా ఉంచాల్సిన అధికారులు ఇసుక కాంట్రాక్టర్లు ఇచ్చే లంచాలకు లొంగి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈప్రమాదాలు జరుగుతున్నాయి అని స్థానికులు పేర్కొంటున్నారు.

# పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలో ఆర్అండ్‌బీగెస్ట్ హౌస్‌లో సొంత గూటి లో చేరిన ధారావత్ రాజును ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కిసాన్, సెల్ మండల అధ్యక్షులు గై.లక్ష్మణ్, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై కేజీవీల్స్ ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు

నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

రోడ్లపై కేజీవీల్స్ వేసుకొని ట్రాక్టర్లు నడిపితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకొని జరిమానా విధించడం జరుగుతుందని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని సోమవారం మేడపల్లి గ్రామంలోని గ్రామ సందర్శన కోసం వెళ్లిన పంచాయతీ అధికారికి కేజీవీల్స్ ట్రాక్టర్ రహదారిపై నడుపుతున్న



సన్నివేశం ఆయనకు కనిపించడంతో నేరుగా ట్రాక్టర్ వద్దకు వెళ్లి వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఇక నుండి ఎంతటి వారైనా రోడ్లపైకి కేజీవీల్స్ ట్రాక్టర్లు వేసుకొని నడిపినట్లయితే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అనంతరం ప్రతి గ్రామంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ యజమానులకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

# నల్లబెల్లి ఎస్ఐగా సురేష్‌నాయక్

నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

నల్లబెల్లి ఎస్ఐగా ఏ సురేష్‌నాయక్‌ను నియమిస్తూ వరంగల్ పోలీస్ కమీషనరేట్ రంగనాథ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో నల్లబెల్లి పోలీస్టేషన్‌లో పనిచేసిన ఎస్ఐ నార్లాపురం రాజారాం అవినీతి ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో నర్సంపేట పోలీస్టేషన్‌లో విధులు



నిర్వహిస్తున్న ఏ.సురేష్ నాయక్ ను నల్లబెల్లి ఎస్ఐగా బదిలీ చేసి బాధ్య తలు చేపట్టాలని పోలీస్ కమీషనరేట్ ఆదేశాలు జారీ చేశారు.

# కేసిఆర్ నియంత పాలనకు చరమ గీతం పాడాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఇచ్చిన హామీలు నెరవేర్చని ముఖ్యమంత్రి కేసిఆర్ నియంత పాలనకు చరమ గీతం పాడాలని ఎఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. కాంగ్రెస్ అదిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు దొంతి మండలంలో సోమవారం హాత్ సే హాత్ జూడో పాదయాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా దొంతి మండలంలోని జీడిగడ్డతండా నుండి ఉప్పరపల్లి, కాల్‌నాయక్‌తండా, కోనాపురం, లింగాపురం మీదుగా చిన్నగురిజాల వరకు పాదయాత్ర కొనసాగింది. ఆయా గ్రామాల్లో దొంతి పాదయాత్రకు కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. దారి పొడవున ప్రజలతో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



**రాష్ట్రంలో కుటుంబ పాలన...**

కాగా బంగారు తెలంగాణ తెస్తామన్న ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చాడన్నారు. కేవలం ముఖ్యమంత్రి కుటుంబంలోనే తెలంగాణ బంది అయిందన్నారు. పేదలకు ఇల్లు, పంట రుణాల మాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలకు అధికార నేతలు పరిమితం అవుతున్నారు.



హడావుడి ఆర్బాటాలు తప్పా ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఇలాంటి మోసపూరిత బీఆర్ఎస్ పాలనను అంతమిందించాలన్నారు.

**ప్రజలకు అండగా కాంగ్రెస్....**

అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని దొంతి పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తామన్నారు. ఇందుకు ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కార్యకర్తలు, నాయకులు సిద్దం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు సంపత్‌రెడ్డి, అమీరొద్దిన్, వీరన్న నాయక్, బండి హరీష్, ఆయా గ్రామాల సర్పంచ్ తప్పెట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బాల్యవివాహాలు జరగకుండా సమిష్టిగా నివారణచర్యలు తీసుకోవాలి

జనగామ టౌన్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :



మహిళా శిశు దివ్యా ంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, సఖి, చైల్డ్‌లైన్ బాలల పరిరక్షణ విభాగం సభునయలతో బాల్య వివాహాల నివారణ చర్యలపైన సమీక్ష సమావేశం జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జయంతి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా బాల్యవివాహాలు జరగకుండా అందరు సమిష్టిగా వివాహాల నివారణపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాల్యవివాహాలు నివారించేందుకు గ్రామం, మండలస్థాయిలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా బాలలపరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్ మాట్లాడుతూ 18సంవత్సరాలలోపు బాలబాలికలకు సమస్యల పరిష్కారం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నిరంతరం రోజుకు 24గంటలు పనిచేస్తుందని తెలిపారు. బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగినా ఈ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జనగామ సీడీపీవోలు రమాదేవి, ఫ్లోరెన్స్, ఏసీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు, స్వప్నరాణి, సోషల్ వర్కర్ ప్రణయ్, సఖి సీఏ రేణుక, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్, చైల్డ్ లైన్ మెంబర్ పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎస్పి పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా బీసీల రిజర్వేషన్లు 27 శాతం నుంచి 52 శాతానికి పెంచాలని కోటి సంతకాల సేకరణంలో భాగంగా బీఎస్పి పార్టీ నర్సంపేట నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట పట్టణంలో వివిధ కులాలకు చెందిన కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న హమాలీలను, పట్టణంఒలని వార్డుల్లో అదేవిధంగా నర్సంపేట చుట్టు ఉన్న గ్రామాల నుంచి వారిని కలిసి వారికి బీసీలకు జనాభా దామాషా ప్రకారం దేశంలో, రాష్ట్రంలో రిజర్వేషన్లు అగ్రవర్ణ పార్టీలకు చెందిన పాలకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం రాజ్యాంగ విధి విధానాలను తుంగలో తొక్కి బీసీల పట్ల ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి బుర్రి సాగర్, పట్టణ నాయకులు శీరశెట్టి రాజేందర్,గూబ రాజ్‌కుమార్, వెంకన్న, రాజు, రేక రాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి సభలను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఎంసిపిఐయు పొలిట్ బ్యూరో సభ్యుడు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ బాధ్యతలు నిర్వహించిన తాండ్ర కుమార్ ప్రథమ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం గోడప్రతికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఫిబ్రవరి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంసిపిఐయు సీనియర్ నాయకుడు పొలిట్ బ్యూరో సభ్యుడు రాష్ట్ర కార్యదర్శి తాండ్రకుమార్ వర్ధంతి సభలను ప్రతి గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని అదేవిధంగా హైదరాబాదు పట్టణంలోని మియాపూర్ ప్రాంతంలో ఆ మహానుభావుని విగ్రహ ఆవిష్కరణతో పాటు మహా సభ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, సమ్మయ్య, మల్లయ్య, సాంబయ్య, బాబు, కిరణ్ పాల్గొన్నారు.

# దామెర చెరువు శిఖం... దోభి ఘాట్ మాయం!

### మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ ఏదీ?



పరకాల- ప్రభాతవార్త

ఒకప్పుడు పరకాలకు శివారులో ఉండే దామెర చెరువు పట్టణ నడిబొడ్డులోకి వచ్చింది. దీంతో ఆ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా సుందరీకరించాలని నిర్ణయించారు. దాంతో రూ.5 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయి. దామెర చెరువు కట్టపై మట్టి పోయించారు. అలాగే చెరువు శిఖంలోంచి రాజీపేట వరకు బైపాస్ రోడ్డు వేశారు. ఆ రోడ్డు వేయడం ద్వారా 6.30 ఎకరాల శిఖం భూమిలో కేటాయించి దోబీ ఘాట్ నిర్మించారు. ప్రస్తుతం ఆ దోబీ ఘాట్ మాయమైపోయింది. అంతేకాకుండా ఆ రోడ్డు వెంట ఉన్న శిఖం భూమి కూడా ఆక్రమిత కబ్జాకు గురైందని పలువురు చెప్తున్నారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం సుందరీకరణ లాంటి మాటలతో మోసం చేశారని వివిధ పార్టీలకు చెందిన ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. అలాగే దామెర చెరువులో బోటు సౌకర్యం ఏర్పాటు చేసి షికారు చేసే అవకాశం కోసం బోటు కూడా వచ్చింది. ప్రస్తుతం అది నిరుపయోగమైపోయింది. ఎలా ఉండగా ప్రస్తుతం దామెర చెరువులో నీరు లేక బురద గుంటలా మారిపోయింది. అందులో సాధారణ వాడుక బాషలో చెప్పుకునే రబ్బరు చెట్లు పెరిగి తుప్పలతో నిండిపోయింది. లక్షలాది రూపాయలు వెచ్చించిన లక్ష్యం నెరవేరని తీరు ఇది. అని పలువురు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం దామెర చెరువు ప్రాంతం చెత్త డంప్ యార్డుగా మారిపోయిందని పరకాల ప్రాంతవాసులు విమర్శిస్తున్నారు. దామెర చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్ది పర్యాటక ప్రాంతంగా వృత్తి చేయాలని సంకల్పం కలగానే మిగిలిపోయేలా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేపట్టిన మిని ట్యాంక్ బండ్ ఏర్పాటు సంకల్పానికి పరిపూర్ణత లభించకుండా మిగిలిపోయే పరిస్థితులు నెలకొన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పరకాల వార్త

### కెనాల్ నీళ్ల సమస్యను పరిష్కరించాలని వినతి

పర్వతగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఉమ్మడి ఏనుగల్ గ్రామానికి రావాల్సిన కెనాల్ నీళ్ల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఏనుగల్ గ్రామ అభివృద్ధి ప్రధాత తక్కళ్లపెల్లి భాస్కర్‌రావు, వివిధ గ్రామాల ప్రజలు వరంగల్ జిల్లా ఇరిగేషన్ ఎస్ఈని కలిసి సమస్య వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షుడు గూడ నరేందర్‌వర్మ, ఏనుగల్ రైతుబంధు సమితి అధ్యక్షుడు సాంబారు లింగమూర్తి, మాజీ అధ్యక్షుడు దమిశెట్టి నర్సింగమ్, మాజీ సొసైటి చైర్మన్ గంధం బాలరాజు, బట్టుతండా సర్పంచ్ బట్టు అమ్మి వీరన్న, గ్రామ పెద్దలు నల్లపు దేవేందర్, గంధం దేవేందర్, కనిగంటి రవీందర్, దాసరి యాదగిరి, వార్డు సభ్యులు తౌర్రి లక్ష్మణ్‌నాయక్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ అధికార ప్రతినిధిని పరామర్శించిన నాయకులు



పరకాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

పరకాల పట్టణ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మహ్మద్ మాక్సూద్ ఇటీవల ద్విచక్ర వాహనంపై నుంచి ప్రమాదవశాత్తు క్రింద పడి గాయపడ్డారు. దీనితో విషయం తెలుసుకున్న పట్టణ బిఆర్ఎస్ నేతలు సోమవారం మాక్సూద్ స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్త రఘుపతిగౌడ్, గొర్రె రాజు, బియాబాని, శ్రీనివాస్‌లు పరామర్శించారు.

### టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని కలిసిన రెడ్డి సమాఖ్య నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు సోమవారం అశ్వాపురంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా పినపాక నియోజకవర్గంలోకి విచ్చేసిన సందర్భంగా మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ముల్లంగి శివారెడ్డి, ఆలేటి అశోక్‌రెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, కత్తెరపు బ్రహ్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో ప్రజలు ఆగం

### బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్




పరకాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఎన్నికల ముందు రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ మరిచారని వెంటనే హామీలను నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర నాయకుడు హుస్నాబాద్ పాలక్ డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ అన్నారు. సోమవారం పరకాల మండల అలియాబాద్ గ్రామంలో 63 బూత్ అధ్యక్షుడు అంబరగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజాగోష బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన మీద విరక్తితో ప్రజలు ఉన్నారని అన్నారు. కేసీఆర్ 2014 ఎన్నికల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు, దళితులకు మూడెకరాల భూమి, డబుల్‌బెడ్‌రూములు, పింఛన్లు అని చెప్పి ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చున్న తర్వాత ఇచ్చిన హామీలను ఒకటి కూడా అమలు చేయలేకపోయారన్నారు. రెండవ సారి 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలిపిస్తే నిరుద్యోగులకు 2013 ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని ఆయన చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు ఇస్తున్నప్పటికీ ఏమి ఇవ్వడం లేదని ప్రజల్లో విషం నింపే ప్రయత్నం చేస్తున్నారనీ ఆయుష్మాన్ భారత్ పథకం పేద ప్రజలకు అందకుండా చేశారని పేర్కొన్నారు. ధరణి పేరుతో కొన్ని భూముల్ని ధరణిలో నమోదు చేయకుండా తమ వాళ్లకే కట్టబెట్టడానికి బీఆర్ఎస్ కుట్ర చేస్తుందనీ, కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లు మార్చి తమ పథకాలుగా చెప్పుకుంటూ కేంద్ర నిధులను దారి మళ్లిస్తూ ఆక్రమాలకు అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ ప్రభారి గుజ సత్యనారాయణరావు, పరకాల మండల అధ్యక్షులు పుట్ట రవీందర్, పరకాల మండల ఇంఛార్జి జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, కిసాన్ మోర్చా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిడి మహేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిడి మహేందర్‌రెడ్డి, జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కాశగాని రాజకుమార్, బిజెవైఎం పరకాల మండల అధ్యక్షులు కాసగాని సాయికుమార్, దండ్రి దేవేందర్, జంగిలి రాజేశ్వర్‌రావు, జంగిలి గంగాధర్, జంగి శ్రీనివాస్‌రావు, దారిగొండ శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు... వీఆర్ఎస్ తప్పదు

పరకాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

తెలంగాణ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చి తెలంగాణ పేరు ఉనికి లేకుండా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చిదిరించుకునే రోజులు దగ్గర పడ్డాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల మాజీ శాసన సభ్యులు మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు మార్త బిక్షపతి అధ్యక్షతన 46,47 బూతుల్లో రాజపేటలో ప్రజాగోష బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మొలుగూరి బిక్షపతి హాజరై మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో రాష్ట్ర సాధనకై ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకొని అమరుడు అయిన శ్రీకాంతాచారిలాంటి 1200 మంది అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో రాష్ట్ర సాధనకై ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకొని అమరుడు అయిన శ్రీకాంతచారి లాంటి 1200 వందల మంది అమరుల త్యాగ పలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు, అనే ఎజెండాతో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ప్రజలను నమ్మించి వారి ఓట్లతో అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే కాక అప్పులు పాలు చేసిన ఘతన రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకే దక్కిందని అన్నారు. ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే మొట్టమొదటిగా దళితుడిని ముఖ్యమంత్రి చేసి ఈ రాష్ట్రాన్ని కాపాలా కుక్కలా ఉంటాను అని నమ్మబలికి, తాను ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులకు ఉన్నత పదవులు ఇచ్చి మంత్రులుగా చేసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని చెప్పారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణంలోని రాజిపేట దళితవాడలో తన రెండు పర్యాయాలు పరిధిలో ఒక్క కుటుంబానికి కూడా డబుల్‌బెడ్‌రూమ్ ఇవ్వలేదన్నారు. అధికార పార్టీలో కొనసాగుతున్న ఎమ్మెల్యే ప్రభుత్వం భూమిని కొనుగోలు చేయించి ఇల్లు లేని నిరుపేద దళిత కుటుంబాలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు స్థలాలు, ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం కొత్తగూడెం జిల్లా ప్రభారి దేవునూరి మేఘనాథ్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర్య పోరాటంలో అసూలుబాసిన స్వతంత్ర్య సమరయోధుల విగ్రహాలు ఎన్నో ఏళ్ల నుండి అంబేద్కర్ సెంటర్లో మహాత్మగాంధీ, సుభాష్‌చంద్రబోస్ విగ్రహాలను తొలగించారని అట్టి స్థానంలో తిరిగి వాటిని పున:రుద్ధరించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్ మాట్లాడుతూ గతంలో మున్సిపాలిటి సర్వ సభ్య సమావేశంలో పాత సిఎంఎస్ దగ్గర మోడల్ మార్కెట్‌ను నిర్మించాలని ప్రతిపాదన చేశారన్నారు. కానీ తన అనువాయువులకు లబ్ది చేకూరే విధంగా నిర్మానం చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్ మార్త రాజభద్రయ్య, దూబాసి వెంకటస్వామిలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, 22వ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, పట్టణ ఇంఛార్జి మేకల రాజవీరు, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, మాజీ వార్డు సభ్యులు సారంగపాణి, ధార్న నారాయణదాసు, పట్టణ ఉపాధ్యక్షులు సంఘ పోరుషోత్తం, మెంతుల సురేష్, మిడిదొడ్డి నరేష్, నాగెల్లి రంజిత్, పుల్లంల్ల రంజిత్, చెరుపల్లి సునిల్, వీరేష్, ఒంటేరు ఏకు రాజు, మంద రామేశ్వర్, బలబద్ర రాజు, అల్లె నరేష్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా పరీక్షలను విద్యార్థులు సద్వినియోగించుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి**

**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఈనెల 16, 17వ తేదీలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదోతరగతి ప్రతిభా పరీక్షలను నిర్వహిస్తున్నందున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి అన్నారు. ఈనెల 16,17 వ తేదీలలో జిల్లా వ్యాప్తంగా టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నామని, త్వరలో జరగబోయే పది పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య మరియు ఉపాధ్యాయ



ఎమ్మెల్సీ ఎ. నర్సిరెడ్డి ఆధ్వర్యంలో రూపొంది చబడుతున్న ప్రశ్నా పత్రాన్ని 100 మార్కులతో, మల్టిపుల్ చాయిస్‌లతో ఇవ్వబడుతుందని, దీనిలో తెలుగు 10 మార్కులు, ఇంగ్లీష్ 10, గణిత శాస్త్రం 30, ఫిజిక్స్ 20, బయాలజీ సైన్స్ 15,సోషల్ 15 మార్కులు, తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో ఈ ప్రశ్నా పత్రం ఉంటుందని తెలిపారు. ప్రతిభా పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల , జిల్లా స్థాయిలలో ర్యాంకులు తీసి బహుమతులు ప్రధానం చేయబడతాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం మండల అధ్యక్షులు ముక్కెర ధనుష్, కార్యదర్శి భట్టా స్వామి, ఉపాధ్యక్షులు భట్ట మనోజ్, అంతటి రాజేష్, దుర్గం అరవింద్, దాసరి సత్యనారాణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో టాలెంట్ టెస్ట్ కరపత్రాలు ఆవిష్కరించారు.

# ప్రజలకు సేవలందించిన వారిని మరువరు



**దుగ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించిన వారిని ఎప్పుడు మరిచిపోరని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో పంచాయతి కార్యదర్శి సంతోష్ బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి సంతోష్‌ను సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పని చేసి ప్రజలకు అనునిత్యం దగ్గరలో ఉండి సేవలందించిన వారిని ఎప్పుడు మరిచిపోరన్నారు.9 సంవత్సరాలు గ్రామంలో ఉత్తమ సేవలందించారన్నారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముదురకోల శారధకృష్ణ, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఉపసర్పంచ్ కోటగిరి భాస్కర్, నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ పొన్నం మొగిళి, పంచాయతీ కార్యదర్శులు పులి కావ్య, వార్డు నెంబర్లు శంకేషి శ్రీవాణి మహేందర్, గొర్రె యుగేందర్, అంగన్‌వాడీ టీచర్ రజిత, ప్రధానోపాధ్యాయులు పెంచాల చంద్రమౌళి, శ్రీనివాస్, గుండ్రబోయిన శ్రీనివాస్, మాచర్ల సుదర్శన్, రంజిత్, రాజేంద్రప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ భూమి పూజకు ఆరె కులస్తులు తరళిరావాలి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** ఈ నెల 15న చేపడుతున్న ఆరె కుల ఆత్మగౌరవ భవన నిర్మాణ భూమి పూజకు ఆరె కులస్తులందరు తరళిరావాలని ఆ సంఘం చెన్నారావుపేట మండల అధ్యక్షుడు కౌడగాని రాజవీరు అన్నారు. ఇందుకు సంబందించిన వాల్ పోస్టర్లను మండలంలోని కోనాపురం గ్రామంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరె కులస్తులు ఐక్యతను చాటుకోవాలన్నారు. కులస్తులందరిని ఏకం చేసి నిర్మిస్తున్న భవన నిర్మాణం తమ జాతి గౌరవాన్ని పెంచుతుందన్నారు. ఇందుకు వివిధ గ్రామాల నుండి ఆరె కులస్తులు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షుడు పెంబిరి మలహాల్‌రావు, కుల పెద్దలు బాబురావు, రాజేశ్వర్‌రావు, బుచ్చిబాబు, అంబిరి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామసర్పంచ్ అనుముల కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ఎంపివో శ్రీధర్‌రాజు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గ్రామ స్థాయిలో విజయవంతం జరిగేలా చూడాలని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా కంటివెలుగు, మన ఊరు మనబడి మిషన్‌భగీరథ నీటి సరఫరాతో పాటు హరితహారం, పల్లె ప్రకృతి వనం, పారిశుద్ధ్య నివారణ వంటి నిర్వాహణలో గ్రామం ముందుండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమ, వార్డు సభ్యులు ఎరుకల రాజు, తోట రమేష్, అరిగెల సుప్రియ,లక్ష్మి, రవీందర్, పంచాయతీ కార్యదర్శి వీరన్న,పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నో స్కూల్ దాతృత్వం

**నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



శరీరంలోని అన్ని అంగాలు చక్కగా పనిచేస్తున్నప్పటికి, ఏ పనిని సరిగ్గా చేయలేకపోతున్న నేటి సమాజంలో చీకటి మాత్రమే జీవితంగా మిగిలిన వీళ్లు తమ అద్భుత గాత్రంతో మన అందరిని మంత్రముగ్ధులను చేశారని బాలాజీ విద్యా సంస్థల కోశాధికారి డాక్టర్ ఏ.వనజ అన్నారు. సోమవారం బాలాజీ టెక్నో స్కూల్‌లో హార్ట్ బీట్ ఫౌండేషన్ వారు నిర్వహించిన పాటలను ఎంతో శ్రద్ధాసక్తులతో విన్నారు. అనంతరం పాఠశాల యజమాన్యం విద్యార్థిని, విద్యార్థులు సంయుక్తంగా 105,516 రూపాయలను జమ చేశారు. వాటిని హార్ట్ బీట్ ఫౌండేషన్ అందించారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



వివిధ రకాల వ్యాదులతో బాదపడుతున్న రోగులకు సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటి డీఎంహెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఆసుపత్రిలోని రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే బోదకాలు వ్యాది గ్రస్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేసిన సామాగ్రి, మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలతో పాటు రోజు వారి కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. సిబ్బంది పనితీరును బట్టే తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అలాగే కంటి వెలుగు లక్ష్యం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ సరోజన, స్టాఫ్ నర్సు స్వరూపారాణి, సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## డాక్టర్ కందాల శోభారాణికి పలువురు నివాళులు

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :** కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో



అధ్యాపకురాలుగా పనిచేస్తున్న డాక్టర్ కందాల శోభారాణి మృతి తెలుగు సాహిత్యానికి, ఆదివాసి ఉద్యమానికి మానవ హక్కుల ఉద్యమానికి తీరని లోటుగా సాహితీ ప్రియులు తెలిపారు. చెన్నారావుపేట మండలం పాపయ్యపేటకు చెందిన శోభారాణి తెలుగు విభాగంలో పీహెచ్‌డీ చేసి యూనివర్శిటీలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ శోభారాణి మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శోభారాణి పార్థివదేహాన్ని కేయూ మెడికల్ కాలేజీకి అందచేశారు. కందాల శోభారాణి భర్త రమేష్ వరంగల్ జిల్లా పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. వీరి కుమారుడు కౌశిక్ ప్రస్తుతం చదువుకుంటున్నారు.

## కేయూ సైక్లింగ్ క్రీడాకారుల ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :**



ఈనెల 14నుంచి 17వ తేదీ వరకు మహారాష్ట్ర, ఔరంగబాద్‌లోని ఎంజీఎం యూనివర్శిటీలో జరుగు సైక్లింగ్ ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ లకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ క్రీడాకార్యదర్శిని ఆచార్య టి.సవితా జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో జె.ప్రణయ, ఎం.కార్తిక్, జె.పవన్‌కళ్యాణ్ (సీకెఎం కళాశాల వరంగల్), బి.మహేశ్ బాబు, బి.క్రాంతికుమార్ (కిట్స్ వరంగల్), ఎండి.హబీబుద్దీన్ (యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హన్మకొండ) ఉన్నారు. వీరికి సీకెఎం కళాశాల, వరంగల్ వ్యాయామ అధ్యాపకులు బి.రమేష్ కోచ్ కం మేనేజర్‌గా వ్యవహరిస్తారని ఆమె తెలిపారు.

## కేయూ డినరగీ మొదటి సెమిస్టర్ పరీక్షలలో ఆరుగురు డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :** కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలలో ఆరుగురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి తెలిపారు. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల చెన్నూరులో ఒకరు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆదిలాబాద్‌లో ఇద్దరు, నలంద డిగ్రీ కళాశాల ఆదిలాబాద్‌లో ముగ్గురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులపై దాడులు చేయడం అమానుషం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



విధి నిర్వాహణలో ఉన్నటువంటి పంచాయతీత కార్యదర్శులపై దాడులు చేయడం అమానుషమని పలువురు పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. ఇటీవల మండలంలోని పాపయ్య పేట యూనియన్ పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌ప్రసాద్‌పై ఇదే గ్రామానికి చెందిన గండు రాజు అనే వ్యక్తి దాడి చేసి చంపుతానని బెదిరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ తోటి పంచాయతీ కార్యదర్శులు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో భారతికి వినతిపత్రం అందించారు. అలాగే అధికారులు సైతం తమకు అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అశోక్, సత్యనారాయణ, రాజేందర్, సురేష్, ప్రమీళ, మమత, రాజ్‌కుమార్, వికాస్, రాజు, వీరన్న, జ్యోతి, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ సందేశాన్ని ఇంటింటికి చేర్చాలి

నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

హాత్‌సే హాత్ అభియాన్ జూడో యాత్రలో దేశ వ్యాప్తంగా రాహుల్‌గాంధీ ఇచ్చిన సందేశాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి చేరవేయాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం ఈశాన్య రాష్ట్రాల కోఆర్డినేటర్ డా.కత్తివెంకట స్వామి అన్నారు. సోమవారం ఆయన పట్టణం లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కన్యా కుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టిన భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ స్వయంగా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రత్యక్షంగా చూశాడన్నారు. సహృదయం, సద్భావన ప్రేమానురాగాలతో కూడిన సందేశాన్ని దేశం అంతటా ప్రచారం చేసిన రాహుల్‌గాంధీని ప్రజలు ప్రధానిగా చూడాలనుకుంటున్నారన్నారు. రాహుల్‌గాంధీ స్ఫూర్తితోనే ఆయా నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పాదయాత్రలు చేపట్టి ఇంటింటికి ప్రచారం



నిర్వహించారన్నారు. 2014 నుంచి దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజలను మత కల్లోలా పేరుతో భయాందోళనకు గురి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో మత పరమైన అంశాలను గుర్తించి పరిష్కారం వైపు అన్వేషనలు చేపడితే బిజెపి ప్రభుత్వం మాత్రం మత కల్లోల పేరుతో రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలను బ్లాక్ మేయి ల్ చేస్తూ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. రైతులను ఆదుకోవాల్సి న ప్రభుత్వాలే రైతులపై దాడులు చేసి హత్యలు చేయడం దురదృష్టకరమన్నారు. స్థానికంగా చేపట్టే పాదయాత్రలలో స్థానిక సమస్యలు, ధరల పెరుగుదల అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాదయాత్రకు అనూహ్య స్పందన లభిస్తుందని రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పాదయాత్రను రెండు నెలల్లో పూర్తి చేస్తున్నారన్నారు. ఈ పాదయాత్రలో నిర్వహించే బహిరంగ సభలకు ముఖ్య అతిథులుగు రాష్ట్ర నాయకులతో పాటు కేంద్ర నాయకులు కూడా హాజరవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ప్రజా హితం కాంగ్రెస్ లక్ష్యం. దేశ ప్రగతి మన గమ్యం అనే నినాదంతో ముందుకు పోవాలని రాభోయే ఎన్నికల్లో రాష్ట్ర దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని తప్పకుండా ఆశీర్వదిస్తారన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు చాణిక్య , రవిలు పాల్గొన్నారు.

# పాఖాలకు గోదావరి జలాలు



ఖానాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ధాన్యగారంగా పేరుగాంచిన పాఖాలకు సరస్సు కు గోదావరి జలాలు రావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఖానాపురం ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. సోమవారం ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపి రామసహాయం ఉమా- ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి దబ్బవాగు దగ్గరికి వెళ్లి పసుపు- కుంకుమ సమర్పించి గోదావరి జలాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి పంట కాలానికి నీటికి డోకా లేదని, సరస్సులోకి గోదావరి జలాలు నిరంతరం వస్తాయని, ప్రాంత ప్రయోజనాలు పక్కనపెట్టి, ఎవరెన్ని కుట్రలు పన్నిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వాటికి అడ్డుగా నిలబడి ఈ ప్రాంత ప్రజానీకం దీవెనెలతో విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, రాగంపేట సర్పంచ్ బాషబోయిన ఐలయ్య, ఉపసర్పంచ్‌లు మేడిద కుమార్, శ్యామేల్, మాజీ సర్పంచ్‌లు తక్కళ్ళపెల్లి బాబురావు, తక్కలపెల్లి రమేష్, నాయకులు, బోడ పూలు నాయక్, మాచర్ల కొమ్మాలురెడ్డి, నాగార్జున రెడ్డి, బూస అశోక్, గొర్రె రవి, బందారపు శ్రీనివాస్, దేవినేని ప్రసాద్, వెన్ను పూర్ణచందర్, మర్రి రామస్వామి, పోతురాజు కుమార్, మండల కోటి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో సోమవారం ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టి పాలకులు మోసం చేస్తున్నారని అన్నారు. గత 9 సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చకపోగా ప్రజలను ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు 24గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తామని 8గంటలు కూడా సరఫరా చేయడం లేదన్నారు. రైతుల పంటలకు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయన్నారు. యాసంగి పంటలు సాగు చేస్తే విద్యుత్ కోతలతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోతుందన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. రుణమాఫి చేస్తామని చెప్పి ఇంత వరకు కూడా కొత్త రుణాలు రైతులకు ఇవ్వడం లేదన్నారు. గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీని భలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం అని చెప్పిన పాలకులు ఒక్కరికి కూడా ఉద్యోగం



ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని ఎంతో మంది రైతులు ఆత్మబలిదానాలు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నాయకులు సంతోష్‌నాయక్, నల్లబెల్లి సుదర్శన్, పెంచాల సతీష్, రాము, క్రాంతి, తిరుమలేష్, బిక్షపతి, నర్సింహరాములు, కోటి, పాల్గొన్నారు.

# ఇటుకబట్టీ కార్మికుల వేతనాలు పెంచాలి

నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఇటుకబట్టి కార్మికుల వేతనాలు పెంచాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటుకబట్టి కార్మికుల వేతనాలు పెంచాలని, కార్మికులకు హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని, వారి పిల్లలకు బట్టిల వద్ద భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. ఇటుకబట్టి యాజమాన్యలు కార్మికుల పట్ల మొండి వైఖరి విడ నాడాలని సానుకులంగా వ్యవహరించి చర్చలకు ముందుకు రావాలని కోరారు. లేని యెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటుకబట్టి యూనియన్ నర్సంపేట ఏరియా కార్యదర్శి బరిగెల కుమార్, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, నాయకులు నర్సయ్య, కొమురయ్య, సురేష్, సమ్మయ్య, జనార్ధన్, రమక్క, నాగరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.






## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలు పాటిం చని నర్సంపేట పట్టణం లోని ఉన్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఎబీవీఎస్ఎఫ్, ఏఐ ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ గోపికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు బొట్ల నరేష్, శరత్, ప్రశాంత్ మాట్లాడుతూ నర్సంపేటలోని నెకొనంకడ రోడ్డుకు ఉన్న ప్రైవేటు హాస్పిటల్ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరిత్యీ నేరమని తెలిసినప్పటికీ కూడా ఇక్కడి హాస్పిటల్ యాజమాన్యం మాత్రం లింగ నిర్ధారణ పరీక్షల చేస్తున్నారు. అంటే ప్రభుత్వ నిబంధనలతో సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడంలో అంతర్యం ఏమిటని అన్నారు. నర్సంపేట డివిజన్లో వరుస సంఘటనలు జరిగినప్పటికి సంబంధిత జిల్లా అధికారులు, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి హాస్పిటల్ ఆంతర్యం ఏమిటని కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న హాస్పిటల్ గుర్తింపు రద్దు చేసి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిందిగా కోరారు.

## ఆదాని ఆస్తులను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలి



నెక్కొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఆదాని ఆస్తులను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి మండల కార్యదర్శి చెన్నకేశవులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడి ప్రభుత్వ ఆస్తులను ఒక్కొక్కటి అమ్ముతూ ఈ దేశాన్ని భ్రష్టు పటిస్తున్నాడని ఎల్ఐసిని ఆదాని గ్రూపులకు ధారాదత్తం చేయడంలో లాభలలో నడుస్తున్నటువంటి ప్రభుత్వ సంస్థలైన ఎల్ఐసి బ్యాంకులను ఇవాళ 80వూల కోట్ల నష్టాలను చూపెడుతున్నారని బ్యాంకులను 90వేల కోట్ల నష్టాలతో చూపెడుతున్నారని తక్షణమే ఆధాని ఆస్తులను జాతీయం చేస్తూ ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలన్నారు. లేని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కనుకుల సరిత, సింగం వెంకటలక్ష్మి, కారు రాధ, కూస వెంకన్న, మైదం యాకయ్య, లాలు, చెక్క సరిత, ఫయాజ్, శారధ, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన దొంతి



నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవారతన

మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన ఓదెల రాజాలు మహాలక్ష్మి దంపతుల కుమారుడు ఓదెల మహేష్ మనస్విని నూతన దంపతులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, నల్లబెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, నాయకులు, దండెం రతన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలు పూరి జ్యోతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, మండల ఉపాధ్యక్షుడు మాలోతు మోహన్, ఎంపిటిసి అంజలి, స్థానిక నాయకులు వంగర వెంకన్న, పాల్గొన్నారు.

# కిసాన్ కాంగ్రేస్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ఎదుట ధర్నా

- 24 గంటల కరెంటు ఇవ్వని ప్రభుత్వం
- పంటలు ఎండిపోతూ నష్టపోతున్న రైతులు
- కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్
- టీపీసీసీ సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి



**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెలే సీతక్క ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రేస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని సోమవారం ములుగు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతి కొచ్చే సమయంలో నీరు లేక పంటలు మోడువారితే ఆ రైతన్నల మనోవేదన వర్ణనాతీతమని అన్నారు. రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడో పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆయన తెలిపారు. సిఎం కేసిఆర్ 24 గంటల కరంటు ఇస్తున్నానని చెప్పి కనీసం 9 గంటలు కూడా ఇవ్వడంలేదని అన్నారు. ప్రజలపై కరంటు చార్జీల రూపంలో రూ. 16 వేల కోట్ల భారం వేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా రైతులకు నాణ్యమైన కరంటు ఇవ్వక పోతే కాంగ్రేస్ పార్టీ రైతుల తరపున ఉద్యమిస్తుందని హెచ్చరి ంచారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్‌లు ఆకుతోట చంద్రమౌళి, బండి శ్రీనివాస్, కిసాన్ కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

### వెంకటాపూర్ హైస్కూల్ లో ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



**వెంకటాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని డీఈఓ, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాలుగా ఒక్కరోజు తమ విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాబురావు మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే క్రమ శిక్షణతో, కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుకోవాలని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులందరి సంక్షేమానికి నిరంతరం కష్టపడుతున్న ఎస్ఎంసీ చైర్మన్ చీకుర్తి రమేష్ కు అభినందనలు తెలిపారు. కాగా స్వయం పరిపాలన దినోత్సవం లో హెచ్.ఎంగా చీకుర్తి పూజిత, డీఈఓగా శ్రుతి, ఎంఈఓ గా అనూష, ఉపాధ్యాయులు గా జుబైర్, హర్షతేజ, బి.అక్షిత, రుచిత, ఇఫ్రా, కె. అక్షిత, రుచిత, శ్రీవాణి, ప్రియాంక, శివ కుమార్, శ్రీవిద్య, జశ్వంత్, అఖిల, నార్లగిరి అనూష, ప్రీతి, అనుష్క, రికార్డు అసిస్టెంట్ నితిన్, పీఈటిలుగా ధనుష్, అనూష, విజయ్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫిరోజ్, కిరణ్ కుమార్, సాంబయ్య, మహేష్, అంబేడ్కర్, శ్రీనివాస్, నాగేం దర్, జోత్స్న, రికార్డు అసిస్టెంట్ సత్యం, సీఆర్పీ కుమార్ పాడియా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్లెం సుదర్శన్ యాదిలో అంకన్నగూడెంలో క్రీడలు

### క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలి
### ములుగు సిఐ రంజిత్ కుమార్




**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** క్రీడా పోటీల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ములుగ సి.ఐ రంజిత్ కుమార్ క్రీడాకారులకు సూచించారు. ములుగు మండలంలోని అంకన్న గూడెం గ్రామంలో బాల కుమార స్వామి మినీ పండుగ సందర్భంగా కీర్తిశేషులు అల్లెం సుదర్శన్ జ్ఞాపకార్థం ఆయన సోదరుడు డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో సోమవారం వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ ఇంత శ్యామల, ఎంపీటీసీ ఈక సరస్వతి లతో పాటు ములుగు సిఐ రంజిత్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తన సోదరుడి జ్ఞాపకార్థం క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువతీ యువకులు క్రమ శిక్షణతో మెలగాలని, ఎటువంటి వ్యసనాలకు అలవాటు కాకుండా తమ జీవితాన్ని తామే బాగుచేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడారం పూజారుల సంఘం సభ్యులు సిద్దబోయిన స్వామి, తుడుందెబ్బ రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకులు కొప్పుల రవి, అల్లెం భాస్కర్, సారంగం, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## బండ ప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపిన రేఖరాణి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ శాసనసభ డిప్యూటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారంలో భాగంగా సోమవారం ఆయనను పెంబర్తి గ్రామ ఉపసర్పంచ్, బీఆర్ఎస్‌పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు రేఖరాణి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.



# ములుగు వార్త

## వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ లో
### పూర్వ విద్యార్థుల దాతృత్వం
### 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్



**వెంకటాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1996-97 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఇదే బ్యాచ్‌కు చెందిన ఎస్.ఎం.సి చైర్మన్ చీకుర్తి రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక చొరవ తీసుకొని, అందరిని సమన్వయపరిచి పేద విద్యార్థులకు సహకారం అందించారు. ఈ సందర్భంగా హెడ్ మాష్టర్ జనగాం బాబురావు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్ల సేవా దానం ఎంతో గొప్పదని, పూర్వ విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫిరోజ్, కిరణ్ కుమార్, సాంబయ్య, మహేష్, అంబేద్కర్, శ్రీనివాస్, నాగేందర్, జోత్స్న, రికార్డు అసిస్టెంట్ సత్యం, సీఆర్పీ కుమార్ పాడియా, పూర్వ విద్యార్థుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ గొడవకు కారకులైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

### ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఎం.కోటి



**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్‌లో గొడవలకు కారకులైన ఉపాధ్యాయులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ ములుగు జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి అన్నారు. ములుగు డీఈఓ జి.పాణినికి తన కార్యాలయంలో సోమవారం ఎన్ఎస్‌యుఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో గత కొద్ది రోజులకుగా ఉపాధ్యాయుల మధ్య ప్రిన్సిపాల్ కుర్చీ కోసం కొట్లాట జరుగుతుందని, విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు. విచారణ జరిపి బాధ్యులైన ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డీఈఓకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు కామ సంజయ్, కనుకుంట్ల బిక్షపతి, గొర్రె రాహుల్ రెడ్డి, శ్రీధర్, శీలం అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



## గిరిజన దర్బార్‌లో పీవో అంకిత్

**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి వచ్చిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని పీఓ అంకిత్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాయలంలో సోమవారం జరిగిన గిరిజన దర్బార్‌లో గిరిజనులు పీవోకు పలు వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ అటవీహక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ చట్టాన్ని రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన జిల్లాలో 94 వేల దరఖాస్తులు పె ట్టుకుంటే కేవలం 2500 మందికే జిల్లా స్థాయి కమిటీ ఆమోదించిందని, వెంటనే జాయింట్ సర్వే చేసి అర్హులైన పేదలందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. భూపాలపల్లి జిల్లా , కాటారం టిడబ్ల్యూఆర్ఎస్ బాయ్స్ నందు ఎంపీహెచ్ డబ్ల్యూ కాంట్రాక్ట్ బేసిక్ పద్దతిలో నియమించాలని కోరుతూ అజ్మీర పూల్ సింగ్ వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తుడుం దెబ్బ భవనాన్ని రిపేర్ చేసి గ్రంథాలయం ఏర్పాటు చే యాలని కోరుతూ పులిసె బాలకృష్ణ వినితిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఏటూర్‌నాగారం గ్రామానికి చెందిన కుమ్మరి సమ్మక్క తన కుమార్తె కుమ్మరి సంధ్య ఎద్దు లోకేష్ అనే వ్యక్తిని కులాంతర వివాహం చేసుకుందని, నా కూతురు సంధ్య పేరిట క ళ్యాణ లక్ష్మీ పథకం డబ్బులు ఎద్దు లోకేష్‌కు ఇచ్చారని, నాకు రావాల్సి న డబ్బుల విషయమై తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్ఓలను సంప్రదించగా, నన్ను బెదిరిస్తున్నారని, దయచేసి కళ్యాణలక్ష్మీ పథకం డబ్బులు మాకు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే పలు సమస్యలపై పీవోకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ పోచం, ఇఇ హేమలత, హెచ్ఓ రాజ్ కుమార్, జీసీసీ డిఎం ప్రతాప్ రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్, రమణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకుందాం

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** మహరాజ్ శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకుందామని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో సేవాలాల్ జయంతి వేడుకల నిర్వహణపై సంబందిత అదికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. నియోజకవర్గాల వారిగా శాసనసభ్యులు మహారాజ్‌సేవాలాల్ జయంతి ఉత్స వాల్లో పాల్గొంటారని, ఆర్డివోలు పర్యవేక్షణ చేయాలని ఈ నెల 15 నుండి 21వ తేదీ వరకు ఉత్స వాలు జరిపేందుకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలు సాదించకపోతే చర్యలే

### కలెక్టర్ కె.శశాంక

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాదించకపోతే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. కలెక్టర్ సమావేశ మందిరంలో పదవ తరగతి ఫలితాల కొరకు తీసుకోబోయే చర్యలపై సంబందిత విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 209పాఠశాలల్లో 8459మంది విద్యార్థులు పదొవతరగతి విద్యార్థులకు హాజరవుతున్నారని, ఉత్తమ ఫలితాలు సాదించేందుకు విద్యాశాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాద్యాయులే అని మరిచిపోరాదని, ఉత్తమ ఫలితాలు సాదించేందుకు నిరంతరం శ్రమపడాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి సన్యాసయ్య, బిసి సంక్షేమ అధికారి స్వామి, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్‌ది దగా పాలన అంతానికే .. !!



**తాడ్వాయి, ప్రభాతవార్త :** కేసిఆర్‌ది దగా కోర్ పాలనగా సాగుతుందని, ఆ పరిపాలన అంతానికే బూటకపు వాగ్దానాలు చేస్తున్నారని బిజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ అన్నారు. తాడ్వాయి మండలంలోని కాటాపురం, బీరెల్లి, నర్సా పురం, పంబాపురం, గంగారం, గ్రామాలలో పర్యటించారు. మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించి రాత్రి కాటాపురం చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించారు. సభ ఇంచార్జ్ కొన్నూరి నరేష్ అధ్యక్షతన కొనసాగింది. జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ .. ఆరు నెలల కాలంగా బిజేపీ పార్టీ ప్రజల్లోకి వెళ్లి బలపడిందని ప్రజాబలంతోనే బిజేపీ పార్టీ చేరువైందని అన్నారు. ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేసినందు వల్లనే ములుగు జిల్లాలో బిజేపీ యువమోర్చా , కిసాన్‌మోర్చా, అన్ని విభాగాలు ముందుంజలోకి వచ్చాయని, తాడ్వాయి మండల కమిటీ అధ్యక్షుడు మల్లెల రాంబాబు తన సాయశక్తులా పాటుపడుతూ మండలంలోని గ్రామాలలో పర్యటిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది గ్రామాలలో బిజేపీ పార్టీ పటిష్టమైందన్నారు. బిజేపీలో చేరేందుకు చాలా గ్రామాలలో యువకులు, మహిళలు, మాజీ ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంతరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదిల శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి పురుషోత్తం, మండల ఉపాధ్యక్షులు నెలటూరి అనిల్, మండల కార్యదర్శి కొండబొత్తుల లక్ష్మణ్, బిజేవైఎం జిల్లా నాయకులు గొప్ప స్వామి, బిజేవైఎం మండల అధ్యక్షులు జీడిప్రశాంత్, కాటాపురం బూత్ అధ్యక్షులు ఇందారపు వినయ్‌కుమార్, కాటాపురం 2 బూత్ అధ్యక్షులు నెలుట్ల రాము, దామరవాయి బూత్ అధ్యక్షులు మోరె మధుకర్, మోరె నాగేశ్వరరావు, తాడ్వాయి గ్రామకమిటీ అధ్యక్షులు ఆళ్ళ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండల కేంద్రంలోని ముదిరాజ్ సొసైటి డైరెక్టర్ గోనెల రామ్మోహన్ తండ్రి ఇటీవల గోనెల బాబు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులనటపరకాల మాజీ ఎమ్మెల్యే,బీజేపి ఆలేరు పాలక్ మొలుగూరి భిక్షపతి పరామర్శించారు.వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.వీరితో పాటు పరామర్శించిన వారిలో బీజేపి మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి గోనెల కోటేశ్వర్,పరకాల పట్టణ అద్యక్షుడు మార్త భిక్షపతి,మున్సిపల్ కౌన్సిలర్ మేఘనాధ్,నడికూడ గ్రామ ముదిరాజ్ సంఘం వైస్ చైర్మన్ గోనెల రమేష్,బీజేపి నాయకులు బండి మహేష్,గోనెల సంతోష్ తదితరులు ఉన్నారు.



# 12వ రోజుకు చేరిన జర్నలిస్టుల దీక్షలు

## నేడు జర్నలిస్టుల కలెక్టరేట్ ముట్టడి





**భూపాలపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

మాకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు మాకే కావాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలు సోమవారం నాటికి 12వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సోమవారం నాటి నిరాహారదీక్షలను సీనియర్ జర్నలిస్టులు ప్రారంభించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూపాలపల్లి మండల విలేకరులకు ఇండ్ల స్థలాలను కేటాయించగా స్వరాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కేసీఆర్ ప్రభుత్వం అట్టి స్థలాలను లాక్కోవాలని చూడటం పట్ల తీవ్రంగా ఖండించారు. భూపాలపల్లి మండలంగా కొనసాగిన సమయంలో 2013లో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అప్పటి తహసీల్దార్ కేటాయించటం జరిగిందని వెల్లడించారు. కాగా జిల్లా ఏర్పాటు అనంతరం కలెక్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టగా ఇతర నిర్మాణాల కోసం జర్నలిస్టుల పట్టాలను కలెక్టర్ రద్దు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న కలం కార్మికులకు సంబందించిన పట్టాలను రద్దు చేయటం సరికాదని అన్నారు. నిభందనల ప్రకారం జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వగా, కొంత మంది నిర్మాణాలు చేపట్టిన క్రమంలో తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులు, టిఆర్ఎస్ ప్రతినిధులు కుమ్మక్కు అయి ప్రయత్నాలు చేయటం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు చిత్తశుద్ది ఉంటే నిరంతరం ప్రజల సమస్యల కోసం శ్రమిస్తున్న కలం కార్మికులకు ప్లాట్లు ఇవ్వటంతో పాటు ఇండ్లు నిర్మించుకోవటం కోసం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్టాలను తిరిగి కొనసాగించాలని లేని పక్షంలో జర్నలిస్టులు చేపట్టే నిరసన ఆందోళన కార్యక్రమాలకు మద్దతుగా ఉంటామని వారు ప్రకటించారు. ఇదిలా ఉండగా సోమవారం రెవిన్యూ సిబ్బంది కొందరు గతంలో నిభందనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టగా వాతావరణ ప్రభావంతో కూలిపోగా మరమ్మతు చేసుకుంటున్న అంబాల సంపత్ ఇంటిని సెల్‌ఫోన్‌లో ఫోటోలు తీసుకొని నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఈ విషయంలో తోటి జర్నలిస్టులతో కలసి అంబాల సంపత్ భూపాలపల్లి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ సిహెచ్ రాజిరెడ్డికి పిర్యాదు చేశాడు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం భూపాలపల్లి పట్టణంకు చెందిన జర్నలిస్టులు మంగళవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంకు పిలుపు ఇచ్చారు. ఇందుకు రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, కుల సంఘాలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి హాజరు కానున్నారు.

# ప్రజావాణీలో వచ్చిన సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి



**భూపాలపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సైతం సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# హాత్‌సే హాత్ జోడో బిఆర్ఎస్‌కి బాత్ చోడో

## వరంగల్ తూర్పులో సమస్యలు లేని కాలనీ లేదు

## గుంతలు లేని రోడ్లు, చెత్తలేని నాళాలు లేవు

## అభివృద్ధి అంతా నగరంలో కాదు పేపర్లపైనే ఉంది

## కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 13:** వరంగల్ తూర్పులో అభివృద్ధి నగరంలో కాకుండా పేపర్లపైన ప్రజాప్రతినిధుల మాటల్లోనే ఉందని కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు అన్నారు. సోమవారం నగరంలోని 25వ డివిజన్‌లో టిపిసిసి అధ్యక్షుడు ప్రారంభించిన హత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్థానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో పర్యటించి డివిన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే లాబాలను వివరించారు. ఈ సంధర్బంగా పాత్రికేయులతో మాట్లాడుతూ డివిజన్‌లో ఎక్కడ తిరిగినా డ్రైపేజీ వ్యవస్థ, శానిటేషన్ వ్యవస్థ, ప్రదాన కూడలిలో కనీసం డస్ట్ బిన్నులు కూడా లేని పరిస్థితిలో నగరంలోని డివిజన్లు ఉన్నాయని అన్నారు. నియెజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేసి కేవలం అక్రమార్జనకు అలవాటు పడి వందల కోట్లు కూడ బెట్టుకున్నాడని అన్నారు. అక్రమాలపై ప్రశ్నించిన స్వపక్షం ప్రతి పక్షం అని తేడా లేకుండా పోలీసులను పావులుగా వాడుకుని అక్రమ కేసులు నోటీసులు జారీ చేయించడం కార్యకర్తలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాడని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా ఎన్నిరకాలుగా ఇబ్బందులకు గురి చేసినా రాష్ప్రంలో వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆపన్న హస్తం కాంగ్రెస్ పార్టీయేనని వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపిస్ధారని ధీమా వ్యక్తం చేశారు. హత్‌సే హాత్ జోడో పాదయాత్రలో 23రోజులు మీ గడప గడపకు వస్తున్నామని ఇదే రానున్న ఎన్నికల ప్రచారంగా భావించి తమ గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తారని అధికార పార్టీ ఎన్ని కుట్రలూ కుయ్యుత్తులు పన్నినా భయ పడేది లేదని ప్రత్యక్షంగా అయినా పర్క్షోంగా నైనా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు మనో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో తూర్పు నాయకులు మీసాల ప్రకాశ్, సిద్దం నరేష్, చిప్ప వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాల్లు డివిజన్ నియకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## 15, 16, 17లలో ఘనంగా సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

### తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని

**ప్రభాతవార్త - పోచమ్మమైదాన్:** తెలంగాణ జాతిపిత తెలంగాణ ఉద్యమానికి ఊరిపి పోసి చివరకు తెలంగాణ కొరకై తన ఊపిరినే వదలడానికి సిద్దపడి తెలంగాణ వచ్చుడో నేను సచ్చుడో అనే నినాదంతో అప్పటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముచ్చమటలు పట్టించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన మహనీయుడు సీఎం కేసిఆర్ జన్మదినం సందర్భంగా గ్రేటర్ వరంగలన జిల్లా తూర్పు నియోజకవర్గంలో జననేత ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో 15, 16, 17 తేదిలలో మూడు రోజుల పాటు జరగబోయే కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుటకు గాను సోమవారం ఎమ్మెల్యే నరేందర్ 27 డివిజన్‌లో అజంజాహీ మైదానం స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని ముందుకు దూసుకుపోతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుటకు కంకణం కట్టుకున్న తెలంగాణ జాతిపిత సీఎం కేసిఆర్ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు



జరుగుతున్నాయని ఈ వేడుకలకు ప్రజలు, జిల్లా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన, నవీన్, చింతాకుల అనిల్, బాలిన సురేష్, భోగి సువర్ణ, సురేష్, పస్కుల బాబు, రాష్ట్ర నాయకులు నీలం రాజ్‌కిషోర్, చింతాకుల సునిల్‌కుమార్, గోరంట్ల మనోహర్, దుబ్బ శ్రీనివాస్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బస్తీ దావఖాన, పార్కుల ఏర్పాటు

### పరిశీలించిన జిల్లా కాలెక్టర్, మేయర్ ఎమ్మెల్యే



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్:** రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు త్వరలో ప్రారంభించనున్న గ్రేటర్ వరంగల్ నగరం పరిధిలోని 18వ డివిజన్‌లోగల క్రిస్టియన్ కాలనీ పార్క్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దావఖాన, 37వ డివిజన్ పరిధిలోని గిరి ప్రసాద్ నగర్‌లో ఏర్పాటు చేసిన బస్తీ దావఖానలను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపిలతో కలిసి సొమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించిన నగర మేయర్ గుండు సుధారాణి. ఈ కార్యక్రమంలో వరంగల్ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, కార్పోరేటర్లు వస్కుల బాబు, భోగి సువర్ణ సురేష్ చింతాకుల అనిల్, కంటి వెలుగు ప్రత్యేక అధికారి ప్రసాద్, బల్దియా ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు వినతి పత్రం అందజేసిన టిబిఎన్ఆర్‌కెఎస్ సంఘం

**మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 13:** తెలంగాణ భవన నిర్మాన రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కమిటి ఆదివారం ప్రభుత్వ ఛీఫ్‌విఫ్ దాస్యం వినయ్ బాస్కర్ సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ సమావేశంలో జిల్లాకో కార్మిక భవనం నిర్మిస్తామని ప్రకటన చేసిన సంధర్బంగా టిబిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర గౌరవ అద్యక్షులు ఎంజాల మల్లేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాకో కార్మిక భవనం, 55సంవత్సరాలకు పెన్షన్, కార్మికుల పిల్లలకు విదేశి విధ్యకు రుణం, ప్రభుత్వ నిర్మాణ పనులు కార్మిక సొసైటీలకు ఇవ్వాలని అన్నారు. ప్రమాదం జరిగిన కార్మికులకు నెలకు ఐదువేలు ఇవ్వాలని మరనించిన తర్వాత ఇన్సూరెన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. అడ్డాల వద్ద కనీస సౌకర్యాలు, లేబర్ కార్డులు కార్మికులకు శాశ్వతం వర్తించాలి. వలస కూలీలకు బోర్డ్ అనుమతి కార్డులు కల్పన, బోర్డు నిధులు సంక్షేమానికి వాడాలి. కార్యికుల సమస్యలపై కెసిఆర్‌కు వినతి పత్రం అంజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్ల శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెలిమల రాములు, రాష్ట్ర కార్యదర్శి తోట్ల పరుశరాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు పొనుగోటి కొండయ్య, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎండి.సాధిక్, టౌన్ అధ్యక్షులు సిరికొండ బిక్షపతి, టౌన్ కోశాధికారి పెద్ది రఘుపతి రెడ్డి, ప్లంబర్ యూనియన్ సంఘం అధ్యక్షులు కొక్కుల కృష్ణయ్య, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కల్లెడ గంగాధర్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు మన్నె కృష్ణయ్య, మల్కాజిగిరి అధ్యక్షులు బాల నరసింహ ఐదు జిల్లాల అధ్యక్షులు కార్యదర్ధులు పాల్గొన్నారు.




## శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్‌లతోనే పార్టీ భలోపేతం




**వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 13:** వరంగల్ తూర్పులో సాగుతున్న ప్రజా గోస బిజెపి భరోసా కేంద్రం సోమవారం బిజెపి సీనియర్ నాయకులు ఆకారపు మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానకి వరంగల్ తూర్పు బిజెని శ్రేణులు వరంగల్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, ఎర్రబెల్లి ప్రధీప్‌రావు, వన్నాల వెంకట రమణలు ముఖ్య అతదిలుగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ వరంగల్ నగరంపై కెసిఆర్ ఎలాంటి దృష్టి పెట్టడం లేదని హైద్రాబాద్ తర్వాత అతి పెద్ద నగరం అయిన వరంగల్ కు ఏటా మూడు వందల కోట్లు కెటాయించడం గాలికి వదిలేశాడని అన్నారు. డబుల్ బెడ్రూమ్స్, ఇండ్లు లేవని తెలంగా తెచ్చింది కేసిఆర్ కుటుంబం మాత్రమేనని అన్నట్టుగా వ్యవహరిస్తున్నాడని కుటుంబ సాలనకు చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్న మైందని అన్నారు. తన కుటుంబంలోనే నిరుద్యోగులు ఉన్నట్లుగా ప్రతి ఒక్కరూ మంత్రి పదవులు తీసుకున్నారని తెలంగాణలోని నిరుధ్యోగులను మాత్రం ఉధ్యోగులు ఇవ్వకుండా ఆత్మ హత్యలు చేసుకోవాలని చోధ్యం చూస్తున్నాడని అన్నారు. తూర్పులో అధికార పార్టీ ఎమ్మెల్యేతో పాటు సహచర నాయకుల భూకబ్జాలు పెరిగి పోయాయని సామాన్యులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని అధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి దేశ అభివృద్ధికి కృషి చేయాలని దీనికి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కార్యోన్ముకులై పనులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్, అచ్చ విధ్యాసాగర్, కందిమల్ల మహేశ్, త్రిలోక్, లక్ష్మన్, బిజెపి డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిజివో రాష్ట్ర కార్యదర్శిగా రాజేశ కుమార్

**వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 13:** తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కోల రాజేశ్ కుమార్ గౌడ్‌ను నియమిస్తూ టిజివో రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి వి.మమత, ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణలు నియిమక పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమంలో టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడిగా, కోఆర్డినేటర్‌గా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా భాధ్యతతో సేవలు అందించానని అన్నారు.




ఇటీవల గెజిటెడ్ ఆఫీసర్‌గా పదోన్నతి వచ్చిందని ఉధ్యోగుల సమస్యలు అవగాహన ఉందన్న అలోచనతో తనకు ఈ భాధ్యత అప్పగించారని అన్నారు. భాధ్యత ఏదైనా రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఉధ్యోగులకు రావాల్సిన ప్రతి సంక్షేమ పథకం అందేల తనవంతు ప్రయత్నం చేస్తానని అందరి మన్నలు అందుకుంటానని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి వి.మమత, ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావులకు, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన కేంద్ర రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

# ఎంపీటీసీల గోసలు పట్టించుకోరా..

**- సమస్యలకు స్పందించని ఎంపీపీ**
**- చేసిన పనులకు నిధులురాక నానా ఇక్కట్లు**
**- సమస్యలు తీర్చకుంటే ఎంపీటీసీల రాజీనామా తప్పనిసరి**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :**

ఎంపీటీసీల కోటాలో మంజూరైన అభివృద్ధి పనులను పూర్తిచేయడం జరిగింది కానీ వాటికి సంబంధించిన నిధులు విడుదల కాక తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎంపీటీసీలు ఆవేదన చెందుతున్నారు. సోమవారం డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో తాము చేసిన అభివృద్ధి పనులకు పీఆర్ ఏఈ పాస్ ఆర్డర్ చేయాలి కానీ చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకవేళ చేసిన బిల్లులకు నిధులు రావడంలేదని అన్నారు. ఏఈకి స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్ రెండు మండలాల బాధ్యతలు అప్పగించడం వలన ఆయన ఏ సమయానికి ఏ మండలంలో ఉంటాడో ఎవరికి తెలియదని, తమ సమస్యను ఎంపిపికి వివరిస్తే ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అభివృద్ధి పనులు చేయని వారు మంచిగానే ఉన్నారని, పనులు చేసిన తాము అప్పుల పాలైనామని అన్నారు. ఒక మండల పరిషత్ కార్యాలయంలో తగిన సిబ్బంది లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, సూపరిం టెండెంట్ లేడని, ఎంపీడీవో, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు లేక ఇన్‌చార్జి ఎంపీడీవోతో పనులు ముందుకు సాగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తమ గోడువెళ్ల బోసుకున్నారు. ఉన్నటువంటి సిబ్బందిలో ఇన్‌చార్జి ఎంపీడీవో, సీనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జి జూనియర్ అసిస్టెంట్‌లలో సమయపాలన పాటించకపోవడం వలన పనులలో జాప్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి కార్యాలయంలో తగుసిబ్బందిని ఏర్పాటు చేసి తమ సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఎంపీటీసీలు కోరరు. లేనిపక్షంలో తాము మూకుమ్మడిగా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సింగపురం దయాకర్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, గుర్రం రాజు,కనకం స్వరూప, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు భూ బాధితుల వినతిపత్రం



**రఘునాథపల్లి, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :**

తమ భూమిని తమకు ఇప్పించాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద భూ బాధితులు గుగులోతు వెంకట్రాం, గుగులోతు అంజా, స్వామి, బాబు సోమవారం తహసీల్దార్ అన్వర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా భూబాధితులు గుగులోతు వెంకట్రాం, గుగులోతు అంజా తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోటిగుబ్బడి తండా గ్రామపంచాయతీ పరిధిలో మేకలగట్టు గ్రామశివారు సర్వేనంబర్ 93,97లో తమ తాతలు నలుగురికి 20ఎకరాల భూమి ఉండేదని, అట్టి భూమిలో పెద్దాయన గుగులోతు వెంకట్‌కు ఐదు ఎకరాల భూమి చొప్పున నలుగురు పంచుకున్నారన్నారు. ఎవరి కాస్తులో వారు ఉండగా పీజీ తండాకు చెందిన గుగులోతు హుస్సేన్ గుగులుతో రవి అనే వ్యక్తులు ఇద్దరి పేర్లపై చెరో రెండున్నర ఎకరాలు వారసత్వంగా మొత్తం ఐదు ఎకరాలు వచ్చినట్లు చెప్పి ఆ భూమిని ఇద్దరు కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయించారని, భూమిని కొనుగోలు చేసిన సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అట్టి భూమిని చదును చేసుకుంటుండడంతో తాము మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్ అన్వర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అన్వర్ స్పందించి వెంటనే కిందిస్థాయి సిబ్బందిని పిలిచి తగిన విచారణ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు ప్రాథమిక విచారణ ప్రారంభించినట్లు విచారణ అనంతరం వారు క్షుణ్ణంగా రికార్డులనుపరిశీలించి మిగతా వివరాలు వెల్లడిస్తామని తహసీల్దార్ అన్వర్ తెలిపారన్నారు. ఈవిషయమై కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు భూ బాధితులు తెలిపారు.

# 20రూపాయలకే రెండులక్షల ప్రమాదబీమా

**ఎస్‌బీఐ ఖాతాదారులు పీఎంఎస్‌బీవై, పీఎంజెజెబీవై పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**
**-ఎస్‌బీఐ మేనేజర్ సిహెచ్.శశికుమార్**

**జనగామ టౌన్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :**

ఎస్‌బీఐ ఖాతాదారులు పీఎంఎస్‌బీవై, పీఎంజెజెబీవై పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ రోడ్డు శాఖ మేనేజర్ సిహెచ్.శశికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రోడ్డు జనగామ శాఖలో ఖాతాదారుడు వెంకటేష్ ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పనిచేసేవాడని, ప్రమాదవశాత్తు మృతిచెందాడని, అతను పీఎంఎస్‌బీవై పథకంలో సభ్యుడిగా ఉన్నందున ఈ పథకం ద్వారా వెంకటేష్ కుటుంబానికి రూ.2లక్షల విలువైన చెక్కును అందచేయడం జరిగిందని తెలిపారు. ఎస్‌బీఐ సిబ్బంది తమ ఎస్‌బీపై ఖాతాదారులను పీఎంఎస్‌బీవై, పీఎంజెజె బీవై పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఖాతాదారులు కూడా ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని వారి కుటుంబ రక్షణకు పాటుపడాల్సిందిగా తెలియచేశారు. కార్యక్రమంలో వెంకటేష్ భార్య, తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎస్‌బీఐలోని ఈ పథకం ద్వారా లబ్ధిపొంది కుటుంబానికి ఎంతో ఉపయోగంగా ఉందని వారు సంతోషం వ్యక్తంచేశారు.



## జనగామ వార్త

# ప్రతీ ఒక్కరు పొదుపుచేయడం అలవాటు చేసుకోవాలి

**-అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రతీ ఒక్కరు తమ ఆదాయంలో కొంతభాగం పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్ అన్నారు. ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2023లో భాగంగా లీడ్‌బ్యాంక్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండుకిలోమీటర్ల నడక ర్యాలీని సోమవారం కలెక్టరేట్ వద్ద జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ప్రారంభించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ ఆదాయంలో కొంత భాగం పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. వృధా ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్లనుంచి తప్పించుకోవాలంటే మనం బ్యాంకు ఓటీపీలు కానీ ఇతర లింక్‌లు కానీ, ఫ్రీగా వచ్చే డబ్బులకు ఆశపడకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మోసగాళ్ల బారినపడకుండా 1930, 14448టోల్‌ఫ్రీ నంబర్‌లను వాడాలని సూచించారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడానికి తోడ్పడిన బ్యాంక్ అధికారులు, జిల్లా అధికారులను అదనపు కలెక్టర్ అభినందించారు. జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీధర్ మాట్లాడుతూ ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు సోమవారం నుంచి ఈనెల 17వరకు జిల్లాలోని అన్ని బ్యాంకుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత క్యాంపులు వివిధ గ్రామపంచాయతీ, మునిసిపల్ ప్రాంతాలలో నిర్వహించబడుతాయని తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాస్యత వారోత్సవాల గోడపత్రిక విడుదల చేశారు. కార్యక్రమంలోడీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, డీఎం సివిల్‌సప్లయ్ సంధ్యారాణి, ఏపీడి నూరుద్దీన్, జిల్లాలోని వివిధ బ్యాంకు అంధికారులు, పోలీస్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, పెన్షనర్లు, బ్యాంక్ కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీవైస్‌చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ అంజయ్యను సన్మానించిన డాక్టర్ కల్నల్ బిక్షపతి



**బచ్చన్నపేట, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :**

జనగామ జడ్పీవైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్యను డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ సన్మానించారు. సోమవారం జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ అంజయ్యలను నివాస గృహంలో డాక్టర్ భిక్షపతి ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారివెంట ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా అధ్యక్షునిగా కారెంగుల తిరుపతి గౌడ్

**-అభినందించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



గౌడ జన హక్కుల పోరాట సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా ధన్వాడ మాజీ సర్పంచ్ కారెంగుల తిరుపతి గౌడ్ నియమితులైనట్లు సోమవారం ప్రకటనలో వెల్లడించారు. ఈమేరకు రాష్ట్ర కార్యదర్శి మాచిడి రవితేజ గౌడ్ సూచనల మేరకు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యేలిశెట్టి విజయ్ కుమార్ గౌడ్ నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల కమిటీలను పూర్తి స్థాయిలో నియామకాలు చేయడానికి అధికారాలు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని గీత కార్మికుల సమస్యలపై ప్రతినిత్యం స్పందించాలని నియామకపు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జిల్లా అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా కారెంగుల తిరుపతి గౌడ్‌ను అభినందించినట్లు తెలిపారు. వారితో పాటు గౌడ సంఘం నాయకులు, దామెరకుంట మాజీ యంపిటీసీ మారగోని శంకర్ గౌడ్, అరిగెల వెంకటరాజం గౌడ్, తదితరులు ఉన్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

మల్హర్‌రావు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల, పెద్దతూండ్ల గ్రామంలో ఇటీవల మరణించిన బాణాల రమేష్, అనిపెద్ది చిలుకమ్మ, గాదం శేఖర్ మృతి చెందగా సోమవారం మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న తాడిచర్ల గ్రామానికి చెందిన మాచర్ల రాజస్వామిని పరామర్శించారు. ఈపరామర్శలో రైతుసమన్వయ మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ రావు, తాడిచర్ల ఎంపిటీసీ-1 రావుల కల్పన-మొగిలి, మండల నాయకులు ఎండి తాజోద్దీన్, యాదగిరి రావు, మండల అధికార ప్రతినిధి బండి రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమ్మయ్య నాయక్, సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, విజయ-నాగేశ్వర రావు, నాయకులు అక్కపాక సమ్మయ్య, అన్నంనేని మధు, బండారి సమ్మయ్య, బూడిద సతీష్, నారమల్ల నవీన్, ఇనుముల సతీష్, మంథని సమ్మయ్య, పర్శవేని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదంగా ములుగుపల్లి ప్రకృతి వనం

మహాముత్తారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ఆహ్లాదకరంగా పలువురిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం అందంగా ఉండడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఓటేసీ గెలిపిస్తే నలుగురి సాయం చేయలే

**-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు**

**-విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం**

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



40 ఏండ్లు ఓటేసీ గెలిపిస్తే నలుగురికి సాయం చేయలేదని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాల, ప్రభుత్వ ఐటిఐ కళశాలల విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజన వసతి కార్యాక్రమాన్ని పుట్ట మధు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 75ఏండ్ల స్వాతంత్ర్యం తరువాత ఆకలితో అలమటించడానికి గత పాలకులే కారణమని అన్నారు. విద్యార్థులకు ఆకలి తీర్చే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే అనేక పదవులు పొంది ఆస్తులు సంపాదించుకొని అమెరికాలో కూడబెట్టుకున్నారని ఆరోపించారు. ఎక్కడ ఆకలి ఉంటుందో అక్కడ పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు ఉంటాయని తెలిపారు. ఎన్నికలు వస్తున్నాయంటే నోట్ల కట్టలతో దిగుతారని దుయ్యబట్టారు. కేవలం వారికి ఓట్లు మాత్రమే కావాలని, ప్రజల కష్టాలు, కన్నీళ్లు అవసరం లేదన్నారు. భావితరానికి బంగారు బాటలు వేసే యువత గొప్పగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, మన కోసం ఎవరు పాటుపడుతున్నారు, మన ఓట్ల కోసం ఎవరూ పాకులాడుతున్నారె గుర్తించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, ఉపాధ్యఓఉలు ఊర వెంకటేశ్వర రావు, గాలి సదువలి, సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి, సీనీయర్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మీ చౌదరి, స్వప్న, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సదువలి, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, సీనీయర్ నాయకులు దబ్బెట రాజేష్, డోలి అర్జయ్య, లక్ష్మారెడ్డి, కొండగోర్ల వెంకటస్వామి, జక్కు శ్రావణ్, బాసాని రవి, రాజేష్, శ్యామ్, రజిని కుమార్, రాజకర్, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్హర్‌రావు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం 11వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో లక్ష్మీ గణపతి మోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో షిరిడి సాయిబాబా భక్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు చల్ల పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామానికి చెందిన ఇసునం మల్లేష్ తల్లి పోషక్క మరణించగా సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా గుమ్మల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సోనపల్లి సాయిరెడ్డి నానమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని నారాయణ రెడ్డి పరామర్శించారు. ఈపరామర్శలలో వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆంక్షలు లేకుండా పోడుభూములకు పట్టాలి ఇవ్వాలి

**-బిజేపి రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి**

పలిమెల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఏ ఆంక్షలు లేకుండా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. మండల ంలోని లెంకలగడ్డ, పంకెన, సర్వాయిపేట గ్రామాల్లో ప్రజాచైతన్య యాత్రలో భాగంగా సునీల్ రెడ్డి గడప గడపకు ప్రతి ఇంటింటా తిరిగినట్లు పేర్కొన్నారు. అనంతరం పలిమెల సభలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై మాట్లాడారు. పోడు పట్టాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని అన్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఒకపసారి అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, పలిమెల మండల అధ్యక్షుడు నిరంజన్, యూత్ నాయకులు ప్రభాకర్, రవీందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## నేడు మనఊరు మనబడి పనుల పురోగతిపై సమీక్ష

మహాముత్తారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మహాముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం 10:30నిమిషాలకు జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్ మన ఊరు మన బడి పనుల పురోగతిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మహాముత్తారం యంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సర్పంచ్‌లు, ఎస్ఎంసీ ఛైర్మన్‌లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు సమయానుకూలంగా హాజరు కావాలని తెలిపారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పోలోజు సత్యనారాయణ

మల్హర్‌రావు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యకారుల ఫోరం(టియుఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యకారులు పోలోజు సత్యనారాయణను టియూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమల శ్రీనివాస్ సోమవారం నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని, ఉద్యకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తన నియామకానికి కృషి చేసిన టియూఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డికి, ఉద్యకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల పిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

*భూపాలపల్లి, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త*



సమస్యలను పరిష్కరించాలని వచ్చే భాదితుల పిర్యాదులపై అలసత్వం ఉండరాదని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ జే సురేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా దివస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## సీపీఐ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ ముందు ధర్నా

*భూపాలపల్లి, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త*




అదాని ఆస్తులపై జాయింట్ కమీషన్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్‌బిఐ ముందు సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఆదానీ ఆస్తులపై జేపీసీ కమిటీ వేసి విచారణ చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొతుకు ప్రవీణ్, క్యాతరాజు సతీష్, రమేష్, లావణ్య, తేజశ్రీ, సౌజన్య, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*చిట్యాల, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన కల్వచర్ల మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మంజుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. రూ.2వేలతో పాటు 50కిలోల బియ్యాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు ఆకుల రవీందర్, సంఘం గ్రామ అధ్యక్షుడు ఆకుల హరీష్, కోశాధికారి సాదుల రవీందర్, సంఘం సభ్యులు అల్లం రవీందర్, కోడెల నరసింహ రాములు, ర్యాకం రవీందర్, చేరి రవీందర్, శివరాజం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

*చిట్యాల, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త*

మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన కంకణాల రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు దొడ్డె శంకర్, జన్నె యుగేంధర్, సర్పంచ్ లక్ష్మీ ఐలయ్యలు పరామర్శించారు. అనంతరం మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి ఆదేశాల మేరకు రూ.8వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కిష్టయ్య, గొడుడు విజేందర్, రాజయ్య, మారపల్లి కుమార్ తదితరులు ఉన్నారు.

## కోటగుళ్లు శివరాత్రి ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత

**-చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్**

**-కళ్యాణ ఆహ్వాన పత్రికను అందజేసిన పరిరక్షణ కమిటీ**

*గణపురం, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త*



కోటగుళ్లలో ఈనెల 18న నిర్వహించనున్న శివరాత్రి మహోత్సవానికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతామని చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్ అన్నారు. సోమవారం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శివ కళ్యాణ మహోత్సవ కళ్యాణ పత్రికలను సిఐ వెంకట్ గౌడ్, గణపురం ఎస్ఐ మ్యాక అభినవ్‌లకు అందజేశారు. ఈసందర్భంగా కళ్యాణ పత్రికలరు ఆవిష్కరించారు. అనంతరం సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ..శివ కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఆలయానికి ఇరువైపులా ప్రధాన రహదారి సమీపంలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామన్నారు. శివ కళ్యాణం మహోత్సవం సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీకి తమవంతు సహాయ సాకారాలు అందజేస్తామని ఈసందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అర్చకులు నరేష్, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లిఖార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలను నివారించుటకు జాగ్రత్తలు పాటించాలి

**-కేటికే ఓసి త్రీ ప్రాజెక్టు అధికారి రాజశేఖర్**

*గణపురం, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త*



అగ్ని ప్రమాదములు నివారించుటకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటికే ఓసి త్రీ ప్రాజెక్టు అధికారి రాజశేఖర్ అన్నారు. మండలంలోని బసవరాజుపల్లి శివారులోని కేటికే ఓసి త్రీ ప్రాజెక్టులో ఫైర్ ఫైటింగ్ పరికరాలు వాటి ఉపయోగం మీద భద్రత అవగాహన వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే వేసవికాలంలో ఫైర్ వలన జరుగు ప్రమాదములను నివారించుటకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కార్మికులకు సూచించారు. ఫైర్ ఫైటింగ్ పరికరాలు ఏవిధంగా ఉపయోగించాలో వాటి వలన జరిగే ప్రమాదాలను ఎలా నివారించాలో కార్మికులకు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, గ్రూప్ సేఫ్టీ అధికారి కుమారస్వామి, అడిషనల్ మేనేజర్ సిద్ధిరాములు, ఇంజనీర్ మోహన్ రెడ్డి, షిఫ్ట్ ఇంచార్జ్ శ్రావణ్, వర్క్‌మైన్ ఇన్స్‌పెక్టర్ మాదాసు సుదర్శన్, మైన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఎస్పీసి గ్యారేజిన ఇంచార్జ్ మల్లికార్జున్, విటిసి శ్రీకాంత్, సూపర్‌వైజరన ప్రభాకర్, తిరుమల్ రావు, దుర్గాప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీ

**-ఒకరికి తీవ్ర గాయాలు..పరిస్థితి విషమం**

*గణపురం, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్ర శివారు కొత్తపల్లి వద్ద అతి వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన వంటీకి తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రున్ని 108లో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఘన సన్మానం

*కాటారం, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త*



గీత కార్మికుల సమస్యలు, గౌడ కులస్తుల సమస్యలు పరిష్కరించాలని ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అసెంబ్లీ చర్చల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం పట్ల సోమవారం మంథనిలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించినట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. సన్మానించిన వారిలో కల్లుగీత కార్మిక సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మారగోని శంకర్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మంథని నియోజకవర్గం యువజన అధ్యక్షులు అరెల్లి కిరణ్ గౌడ్, అరిగెల వెంకటరాజం, బీసీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు గోటుగారి కిషన్ జీ ఉన్నట్లు తెలిపారు.

## కంటివెలుగు శిభిరం ప్రారంభం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో సోమవారం కంటివెలుగు శిభిరంను సీఐ సిహెచ్ రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు స్థానిక కౌన్సిలర్ సిరువ అనిల్‌కుమార్ అధ్యక్షత వహించగా సీఐ రాజిరెడ్డి శిభిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఎండి ఇర్ఫాన్, ఆంజనేయస్వామి దేవాలయం ఛైర్మన్ గడ్డం కుమార్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాగుల రాజిరెడ్డి, మేనం తిరుపతి, సిహెచ్ ఓనపాకల రాజయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

*భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త*

కేంద్రంలోని మోది ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. భూపాలపల్లి మండలంలోని గొల్లబుద్దారం గ్రామంలో సోమవారం ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమం ఇప్పంతల విష్ణు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని, బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కాండడి సత్తిరెడ్డి, మజ్దూర్ మోర్చా జిల్లా కన్వీనర్ శివనాత్రి వేణు, నాయకులు దేవేందర్, కొమురయ్య, సంతోష్, కిరణ్, స్వామి, శక్తి కేంద్ర ఇంచార్జీ లకావత్ రఘురాం, నాయకులు దారవత్ తిరుపతి, అంబాల శంకర్, లకావత్ సారయ్య పాల్గొన్నారు.



# జాతర ఏర్పాట్లపై నిర్లక్ష్యం చూపొద్దు: రెడ్యానాయక్



**కురవి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో నిర్వహించే భద్రకాళిసమేత వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులు నిర్లక్ష్యం చూపకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నాగమయ్య ఆలయం వద్ద ఏర్పాటు చేసిన జాతర సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఈ నెల 18న నిర్వహించే మహాశివరాత్రి పర్వదినానికి సూర్యాపేట,వరంగల్,ఖమ్మం జిల్లాలతోపాటు ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొంటారని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా స్వామివారిని దర్శించుకుని కళ్యాణమండపం వద్ద కళ్యాణాన్ని వీక్షించేందుకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు పోలీస్ బందోబస్తుతోపాటు విద,వైద్యం, వసతి, వేసవికాలం కావోస్తున్నందున భక్తులకు ఎల్లప్పుడు త్రాగునీరు అందుబాటులో ఉంచి జాతరను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ బాదావత్ రామునాయక్, ఆర్డివో కొమురయ్య, పలువురు ప్రభుత్వ అధికారులు, ధర్మకర్తలు, గ్రామ సర్పంచ్ నూతక్కి పద్మనర్సింహారావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, ఎంపిపి గుగులోతు పద్మారవినాయక్, సొసైటీ చైర్మన్, పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# అధికారపార్టీ నేతలకు మూడు లక్షలు ఇస్తే ఇళ్లు ఇస్తారటా..



**కురవి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
అర్హులైన ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం మంజూరు చేసే డబుల్‌బెడ్‌రూంను ఇవ్వాల్సిన అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకుల కనుసైగల్లో డబ్బులు ఇచ్చిన వారికే ఇళ్లు మంజూరు చేస్తున్నారని మండలంలోని నేరడ గ్రామానికి చెందిన గ్రామస్థులు ఆరోపించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మూడు లక్షలు ఇస్తేనే పేరు నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ.. తహశీల్దారుతోపాటు గ్రామసర్పంచ్ ఇద్దరి కనుసైగల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేసి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇళ్లులేని వారికి డబుల్‌బెడ్‌రూం కేటాయించాలని పలుమార్లు సర్పంచ్‌కి విన్నవించుకున్నా పొంతనలేని సమాదానం చెపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో పూర్తిగాస్థాయిలో విచారణ చేసి అర్హులైన పేదలకు న్యాయం చేసి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌గా ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి,మల్లమ్మ, మణెమ్మ,లలిత,సుగుణ,ఎల్లమ్మ,రమణ,సంతోష, వెంకన్న,శ్రీనివాస్, రాజేశ్వరి, సుజాత,హేమలత, ఇద్దయ్య,అనసూర్య,మరియమ్మ పాల్గొన్నారు.

## రహస్య ఒప్పందాలను బహిర్గతం చేయాలి



**మరిపెడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
దేశ ప్రధాని నరేంద్రమోదీ, ఆదానిల మద్య రహస్య ఒప్పందాలను బహిర్గతం చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్‌బిఐ బ్యాంకు ముందు సిపిఐ జాతీయసమితి పిలుపు మేరకు మండలపార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అవినీతి పునాదులపై నిర్మించిన సామ్రాజ్యం ఎక్కువకాలం నిలువదన్నారు. ఎల్ఐసి సంస్థ వద్ద 80వేల కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి 5300కోట్లు, నేషనల్‌బ్యాంకు నుండి 7వేల కోట్లు, ఎస్‌బిఐ నుండి 25వేల కోట్ల రూపాయలు నరేంద్రమోదీ ఆదేశాలతో అదానికి అప్పులివ్వడం జరిగిందన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి క్షీణించి దేశ భవిష్యత్తు దెబ్బతిన్నందున వారి ఆస్తులన్ని వేలం వేసి భారతదేశాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొగుల శ్రీనివాస్, యాకన్న, శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

## 15న సెలవుదినంగా ప్రకటించాలి

**మరిపెడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**



గద్దురు శ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని సేవాలాల్‌సేవ జిల్లా ప్రచార కార్యదర్శి బానోత్ రాజునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవా రం సంబందిత గొడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంత్‌సేవాలాల్ ఉత్సవకమిటీలకు ప్రభుత్వం నిదులు విడుదల చేసి లంబాడీల ఐక్యత, భక్తిని భావితరాలకు అందించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, రాములు, సందీప్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం



**మరిపెడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మాధూరి ఆధ్వర్యంలో సరోజిని నాయుడు జన్మదినాన్ని పురస్కరించువకొని సోమవారం ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సరోజినినాయుడు గొప్ప కవయిత్రిగా ప్రపంచ మన్ననలను పొందారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శ్రీశైలం, ఫిరోజ్‌ఖాన్, నగేష్,ప్రసాద్,హరి,ప్రేమ్‌సాగర్, శౌరి,నిర్మల తదితరులు ఉన్నారు.

## ఉపాధిహామీ పనుల ద్వారా గ్రామాల అభివృద్ధి



**మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
మహత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా చెపట్టే పనులతో గ్రామాలల్లో ఎంతో అభివృద్ధి జరుగడమే కాకుండా ప్రజలకు రోజువారి ఉపాధి లభిస్తుందని సర్పంచ్ పంజాల యాకసాయిలు అన్నారు. సోమవారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలో ఉపాధిహామి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎండాకాలంలో పూర్తిగా ప్రజలు పనులు లేకుండా ఉంటారని ఇలాంటి సమయంలో ఉపాధిహామి పథకం ద్వారా ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టడం జరుగుతుందని దీంతో ప్రజలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు,టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్, ఫిల్డ్ అసిస్టెంట్ ఉమారాణి,గ్రామస్థులు రంగారెడ్డి,వెంకటయ్య,రాములు, సందీప్, ఉపాధిహామి కులీలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కాంట్రాక్టు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

**మహబూబాబాద్(నెహ్రూసెంటర్),ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
వైద్యఆరోగ్యశాఖలో జిల్లా కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్స్ పోస్ట్ కోరకు ధరఖాస్తులు అహ్వానించడం జరుగుతుందని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ధరఖాస్తుదారులు నేరుగా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి జిల్లా కార్యాలయంలో ఈ నెల 20వ తేదీలోగా చేసుకోవాలని కోరారు.

## విద్యారంగానికి నిధులు కేటాయించాలి

**కురవి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**



పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్, తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వినోద్,భద్రాజి,మహేష్,బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం నిర్మాణంలో ప్రభుత్వ నిర్లక్ష్యం



**మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
రాష్ట్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో అలసత్వం ప్రదర్శిస్తుందని బిఎస్‌పి జిల్లా ఇంచార్జ్ దార్ల శివరాజ్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో వేల్పుల సత్యంనగర్ ప్రాంతంలో నిర్మాణం జరుగుతున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఆ పార్టీ ఆద్వర్యంలో నాయకులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 160డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసి సుమారు నాలుగు సంవత్సరాలు అవుతున్నా నేటికి పూర్తికాలేదని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి వాటికి కేటాయించిన నిధులను ప్రకదారి పట్టిస్తున్నారని, కీలకపదవులను అగ్ర కులాల సంపన్నులకే కేటాయిస్తూ బిసిలకు మాత్రం నిర్ణయాలు చేయలేని పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తగరం నాగన్న, దార ప్రసాద్‌రావు, ఐనాల పరుశురాములు, తొకల నాగరాజు, గుగులోతు శేఖర్‌నాయక్ ఉన్నారు.

## అదాని కార్పోరేట్ దొపిడిపై విచారణ జరిపించాలి




**మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
కేంద్రంలో పాలిస్తున్న బిజేపి నరేంద్రమోదీ ప్రభుత్వం దేశసంపదను ఆవిరిచేసిన అదాని కార్పోరేట్ దోపిడిపై విచారణ జరిపించాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాకేంద్రంలోనే జివితభీమా సంస్థ(ఎల్ఐసి),ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ అండదండలతో గౌతమ్‌అదాని ప్రభుత్వ రంగ సంస్థలను లూటి చేస్తున్నారని అదాని వ్యవహారం వలన ఎల్ఐసి,ఎస్‌బిఐ సంస్థలు నష్టాల్లో కూరుకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం ఇలాంటి సంస్థలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, నాగెల్లి యాకమ్మ, పద్మ, నాగార్జున, జమున,మహేష్, శ్రీకాంత్, భద్రయ్య, నర్సయ్య, ఎండి అలీమా, వీరన్న, రమణ పాల్గొన్నారు.

# కంటికి రెప్పల కాపాడుకుంటాం : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. పార్టీ కార్యకర్తలుగా ఉండి రూ.30 ఇన్సురెన్సు చేసుకున్న మండలంలో వివిద గ్రామాలకు చెందిన ఇద్దరు ప్రమాధవశాత్తు మృతి చెందటంతో వారికి మంజూరైన ఇన్సురెన్సు చెక్కులు రూ.2లక్షల చొప్పున ఇద్దరి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....పార్టీకి మూలస్థంబాలు ప్రతి ఒక్కరు అది కార్యకర్త కావచ్చు,నాయకుడు కావోచ్చు అందుకే వారి పేర్లపై ఇన్సురెన్సు చేసి, ఈలాంటి ప్రమాధవశాత్తు సంఘటనలు జరుగుతే వారి కుటుంబాలకు భరోసా ఉంటుందన్నారు. ఈ నేపద్యంలో మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పాశం యాకయ్య ప్రమాధవశాత్తు రోడ్డు ప్రమాధంలో మృతిచెందగా బార్య విజయకు రూ.2లక్షల చెక్కు, చిన్ననాగారం గ్రామానికి చెందిన చిర్రబోయిన ఉప్పలయ్య విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా బార్య రామతారకు రూ.2లక్షల చెక్కును అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ కసరబోయిన విజయ్ యాదవ్, రైతు బంధు జిల్లా, మండల కోఆర్డీనేటర్ భూక్య బాలాజీ, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు యాదగిరిరెడ్డి,కొమ్ము అనీల్, బిక్కు నాయక్, బోజ్యానాయక్, రామచంద్రు, చిర్ర జనార్ధన్‌రెడ్డి, అశ్వీన్, పాశం రమేష్,బొల్లు మురళి, ఆదిరెడ్డి, ఎడ్ల మహేష్, కారెం ప్రశాంత్,దండంపెల్లి సైదులు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పాఠశాల సమగ్ర సమాచారాన్ని అన్‌లైన్ చేయండి

నెల్లికుదురు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండలంలోని వివిద పాఠశాలల నిర్వాహాకులు తమతమ పాఠశాలల సమగ్ర సమాచారాన్ని అన్లైన్‌లో పొందుపర్చాలని స్థానిక ఎంఈఓ గుగులోతు రామునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో అయా పాఠశాలల యాజమాన్యాలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పాఠశాలల సమగ్ర సమాచారాన్ని పారదర్శకంగా నిర్ధేశిత సమయంలో అన్‌లైన్ చేసి,సంబదిత పత్రాలను తమ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. మీరు ఇచ్చే సమగ్ర సమాచారం మేరకే ప్రభుత్వం నుండి వచ్చే లబ్ధి, సౌకర్యాలు చేకూరుతాయని జాగ్రత్తగా ఏలాంటి తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలన్నారు. కాగ ఎంఐఎస్ కోఆర్డీనేటర్ మస్కపురి సుధాకర్ యుడైస్ పోర్టల్‌లో పాఠశాల సమాచారం పొందుపర్చే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు ఎచ్‌ఎం ఖలీద్ ఆహ్మద్, సిఅర్‌పిలు బాస్కర్, వీరస్వామి, బి కవిత, జె కవిత, రవి, మెసెంజర్ రత్నపురం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్‌ది దగా పాలన అంతానికే .. !!

### -రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ

తాడ్వాయి, ప్రభాతవార్త :



కేసిఆర్‌ది దగా కోర్ పాలనగా సాగుతుందని, ఆ పరిపాలన అంతానికే బూటకపు వాగ్దానాలు చేస్తున్నారని బిజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ అన్నారు. తాడ్వాయి మండలంలోని కాటాపురం, బీరెల్లి, నర్సాపురం, పంబాపురం, గంగారం, గ్రామాలలో పర్యటించారు. మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించి రాత్రి కాటాపురం చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించారు. సభ ఇంచార్జ్ కొన్నూరి నరేష్ అధ్యక్షతన కొనసాగింది. జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ .. ఆరు నెలల కాలంగా బిజేపీ పార్టీ ప్రజల్లోకి వెళ్లి బలపడిందని ప్రజాబలంతోనే బిజేపీ పార్టీ చేరువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంతరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదిల శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి పురుషోత్తం, మండల ఉపాధ్యక్షులు నెలటూరి అనిల్, మండల కార్యదర్శి కొండబొత్తుల లక్ష్మణ్, బిజేవైఎం జిల్లా నాయకులు గొప్ప స్వామి, బిజేవైఎం మండల అధ్యక్షులు జీడిప్రశాంత్, కాటాపురం బూత్ అధ్యక్షులు ఇందారపు వినయ్‌కుమార్, కాటాపురం 2 బూత్ అధ్యక్షులు నెలుట్ల రాము, దామరవాయి బూత్ అధ్యక్షులు మోరె మధుకర్, మోరె నాగేశ్వరరావు, తాడ్వాయి గ్రామకమిటీ అధ్యక్షులు ఆళ్ళ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి అవినీతి,అక్రమాలను బయటపెడుతాం : కాంగ్రెస్

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త



పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియపరుస్తామని బ్లాక్‌క్రాంగెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యనాయక్ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని వాటిని ప్రజల్లో ఎండగట్టడం కోసం రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్‌సేహాథ్ జోడో యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ నెల 15న పాలకుర్తి నియోజకవర్గంలోని దేవర్పుల,ధర్మాపురం, మైలారం, విస్నూరు, పాలకుర్తి గ్రామాలల్లో యాత్ర కొనసాగుతుందని దీంతో బిఆర్‌ఎస్ నాయకులకు చమటలు పట్టక తప్పవని అన్నారు. ప్రజలు రేవంత్‌రెడ్డియాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా మండల అధ్యక్షులు జక్కుల రాంరెడ్డి, మాచర్ల ప్రభాకర్, కాందాటి అశోక్‌రెడ్డి, మేకల కుమార్, సుంచు సంతోష్, రవినాయక్, నరేందర్‌రెడ్డి, మధు, వెంకట్‌రెడ్డి,రవికుమార్,ప్రవీణ్, అశోక్‌రెడ్డి, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నిరంకుశ పాలనకొనసాగిస్తున్నారు : బిజేపి

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త



రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని బిజేపి జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో ప్రజాగోస బిజేపి భరోసా యాత్రలో భాగంగా స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసిఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎత్తిచూపడం కోసమే యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. కేంద్రప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రధాని మోదీ ఎలాంటి వివ లేకుండా నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పెదగాని సోమయ్య, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రచ్చ కుమార్, సోమన్న, పల్లె కుమార్, కొమ్ము రాము, రాజేందర్, శ్రీరాములు, శివాజి, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## దాడులకు పాల్పడం హేయమైన చర్య

నెల్లికుదురు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



భూమి కొనుగోలు చేసుకున్నామని,తమ భూమిలో పనులు చేపట్టుకోవడం కోసం కూలీలు కావాలని పిలుస్తే కూలీకి వచ్చిన వారిపై దాడులకు పాల్పడం హేయమైన చర్య మంచి పద్దతి కాదని ఎమ్మార్పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు కొండ్ర ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూలీలు పొట్టతిప్పలు కోసం ఎవ్వరు పనికి పిలిచినా కూలీ కోసం పనులు చేసుకుంటారని, అక్రమంలో బేతు నర్సిరెడ్డి కూలీలను పనికి పిలుస్తే వచ్చిన కూలీలను, ఈ భూమి మాదని కూలీలపై దాడులు నిర్వహించగా సూనావత్ సరోజ, శివరాత్రి ప్రశాంత్‌కు గాయాలైయ్యాయన్నారు. భూమి ఎవ్వరిదో మీదా, నర్సిరెడ్డిదా అనే విషయం రెవిన్యుపరంగా మీరు తేల్చుకోవాలి కానీ కూలీకి వచ్చిన వారిపై దాడులకు పాల్పడం ఏమిటన్నారు. ఈ క్రమంలో దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్లో కూలీలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## అనారోగ్య బాదితునికి పరామర్శ

నెల్లికుదురు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదగాని సోమయ్య సహోదరుడు మాదగాని ఉప్పలయ్య అనారోగ్యంతో బాదపడ్తుండగా సోమవారం స్థానిక వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ పరమార్శించి,ఆర్దిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఅర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ తాళ్ళ ప్రభాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల యాకన్న, యూత్ నాయకులు జెల్ల ఉపేందర్, అశోద రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చట్టాలపై శిక్షణ శిభిరం

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలల్లో అభివృద్ధి ఎలా చెపట్టాలనే అంశంపై సోమవారం ఖమ్మం నగరంలో మున్సిపల్ పాలకమండలికి శిక్షణ శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచద్రయ్య,వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు,పాలకమండలి సభ్యులు భూసాని రాము, తూనం రోజ,సంగీత,రవి,యమున,జంప సునిత, జైసింగ్ ,గజనాథ్, అలివేలు, దొంగరి రేవతిశంకర్,నాగజ్యోతి,శంకర్,మాధవి,అమిర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజనం, పాఠ్యపుస్ _ కాలు, దుస్ _ లను అందించే ప్రభుత ్వ పాఠశాలలను సది ్వనియోగం చేసుకోవాలని బిఅర్‌ఎస్ సీనియర్ నాయకులు దూళిపాల రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండలంలోని జి.అన్నారం ప్రాథ మిక పాఠశాలలో బిఅర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నరి ్సంగ్ సత _ య్య సహకారంతో విద్యార్థులకు అటవసు _ వులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాటా ్లడుతూ ప్రభుత ్వం వివిధ యాజమాన్యాల కింద పనిచేసు _ న ్న ప్రభుత ్వ పాఠశాలలకు అందిసు _ న్న సౌకర్యాలను వినియోగిం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ కామెర ్ల జానయ్య, ప్రధానోపాధ్యాయులు మోతీలాల్, నాయకులు కోడిరెక ్ల నర ్సయ్య, బుర్రి సతీష్‌యాదవ కోటేష్, అనిల్, వెంకన్న




# తెలంగాణలో నియంత పాలన

జఫర్‌గడ్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. జఫర్‌గడ్ మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ప్రజాగోస -బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సుభాష్, అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ ధృఢంగా తయారైందని, పేద ప్రజలకు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, కానీ తెలంగాణలో నియంతృత్వ కేసీఆర్ పాలనలో అవి ప్రజలకు లబ్ధి చెందకుండా పేర్లు మార్చుకుని ప్రజలను మభ్య పెట్టి తెలంగాణ ప్రజలను అప్పుల పాలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అని డబుల్‌బెడ్‌రూం ఇండ్ల విషయంలో కానీ పెన్షన్ కార్డులు, రేషన్‌కార్డులు అందించడంలో విఫలమైందని వారు విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బుర్రం తిరు పతి, మండల ప్రధాన కార్యదర్శి కోరుకొప్పుల నగేష్, సోషల మీడియా మండల కన్వీనర్ పులి శ్రావణ్‌కుమార్, దళితమోర్చ మండల అధ్యక్షులు ఇళ్లందుల సారయ్య, శకినతకేంద్ర ఇన్‌చార్జి మేకల పవన్, రామరాజు పాల్గొన్నారు.



# దాతల సహకారం మరువలేనిది




జఫర్‌గడ్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారం మరువలేనిదని ప్రధానోపాధ్యాయులు పర్వేజ్ అన్నారు. సోమవారం మండలంలోని కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠవాలలో 15మంది విద్యార్థిని విద్యార్థులకు డిక్షనరీలు, దాత మునుకుంట్ల నర్సయ్య, పోలీస్ కానిస్టేబుళ్లు హన్మకొండలో విధులు నిర్వహిస్తు పాఠశాల విద్యార్థుల కోసం డిక్షనరీలను అందచేశారు. ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఇటీవల కాలంలో గణితశాస్త్రంలో ఇంగ్లీష్, స్పోర్ట్స్ యోగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 15మందికి రూ.2వేలు విలువగల డిక్షనరీలు అందచేయడం జరిగిందనానరు. ఈ డిక్షనరీలు విద్యార్థులకు ఎంత గానో ఉపయోగపడుతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పల్లెరాజిరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బుచ్చిరెడ్డికి నాగపురి కిరణ్‌గౌడ్ ఆర్థికసాయం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 13ప్రభాతవార్త :

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన తాతిరెడ్డి బుచ్చిరెడ్డికి ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో తల, కాళ్లకు తీవ్రగాయాలతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుచ్చిరెడ్డిది పేదకుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న బీఆంఎస్ నాయకులు నాగపురి కిరణకుమార్ ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి తనవంతుగా రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా నాగపురి కిరణ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాగిరెడిపల్లి గ్రామ సర్పంచ్ శశిధర్‌రెడ్డి, జనగామ జిల్లా సీపీఎం కార్యదర్శి బాపురెడ్డి, బీఆర్ఎస్ నాగిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హైవేపై లారీలో చెలరేగిన మంటలు.. తప్పిన ప్రమాదం




రఘునాథపల్లి, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :

హన్మకొండ నుంచి హైవేపై హైదరాబాద్ వైపు వెళ్లుతున్న ఓ లారీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. స్థానికులు అప్రమత్తం చేసి ప్రమాదాన్ని నివారించిన ఘటన మండలంలోని నిడిగొండలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాద్ బోరపేటకు చెందిన ఇబ్రహీం తన లారీలో కూల్‌డ్రింక్ బాటిల్స్ లోడ్‌తో వరంగల్‌వెళ్లి అన్‌లోడ్‌చేసి తిరిగి వస్తున్నాడు. నిడిగొండ వద్దకు రాగానే లారీ వెనుకాల మంటలు వ్యాపించగా స్థానికులు గుర్తించి కేకలువేసి ఆపారు. వెంటనే పక్కనే ఉన్న సిమెంట్ బ్రిడ్స్ తయారుచేసే వద్ద లారీని పక్కకు ఆపి వాటర్‌మోటారు పైపులతో మంటలను ఆర్పివేశారు. స్థానికులు హెచ్చరించకపోతే తాను మంటల్లో చనిపోయేవాడినని ఇబ్రహీం పేర్కొన్నారు. లారీ వెనుకాల మంటలు ఎలా వ్యాపించాయో తెలియడం లేదన్నారు.

# కలెక్టరేట్‌లో దంపతుల ఆత్మహత్యాయత్నం..

జనగామ, ఫిబ్రవరి13ప్రభాతవార్త :



తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ జనగామ కలెక్టరేట్ భవనంపైకి ఎక్కి భార్య భర్తలు ఆత్మహత్యాయత్నం చేయబోయారు. జనగామ తహసీల్దార్ తమ భూమిని ఇతరులకు అక్రమంగా పట్టా చేశారని ఆరోపిస్తూ జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన నిమ్మల నర్సింగ రావు, అతని భార్య పెట్రోల్‌పోసుకుని నిప్పంటించుకోబోయారు. పోలీసులు, సిబ్బంది నచ్చచెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆ దంపతులను అడ్డుకుని క్షేమంగా కిందికి దింపారు. భూ సమస్యలపై కలెక్టరేట్‌లో ఇలాంటి ఘటనలు జరగడం ఇది రెండోసారి అని, ఈ ఘటనపై కలెక్టర్ పూర్తి విచారణ చేపట్టి బాధితుల వద్ద ఉన్న పత్రాలను రిజిస్ట్రేషన్ అయిన వారి వద్ద ఉన్న పత్రాలను పరిశీలించి రిపోర్టు ఇవ్వాలని తహసీల్దార్ ఆదేశించినట్లు సమాచారం.

# లింగమంతుల స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న డీసీసీబీ వైస్‌చైర్మన్



కొడకండ్ల, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :

మండలంలోని ఏడునూతుల గ్రామంలో యాదవసంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన లింగమంతుల స్వామి ఉత్సవ మహోత్సవాలలో పాల్గొన్న డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందురు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు భక్తిభావన అలవర్చుకోవాలన్నారు. మాజీ జీసీసీ చైర్మన్ ధరావత్ అభిమాని గాంధీనాయక్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కీసర ఉమేందంరెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షులు మధ్యబోయిన నర్సయ్య, గ్రామ అధ్యక్షులు చిన్నబోయిన ప్రభాకర్, నాయకులు ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్స్ కుమార్, యాకన్న, మల్లయ్య, సయ్యద్ బాబర్, నాయకులు బ్రహ్మాచారి దేశగాని సతీస్, గ్రామ రైతుబంధు అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న, లింగయ్య, ఉపసర్పంచ్ వెలికట్టె సోమన్న, సోమన్ననాయక్, మధు, తాళ్ల శోభన్, వార్డుసభ్యులు, గ్రామ ముఖ్యనాయకులు యాకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 15న హరీష్‌రావు రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన అదనపు కలెక్టర్

జనగామ రూరల్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :



ఈనెల 15వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు జనగామ పర్యటన నేపథ్యంలో సోమవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ జడ్పీచైర్మన్ పాగా ల సంపత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ చంపక్‌హిల్స్‌లో 50పడకల క్రిటికల్ కేర్ సెంటర్ భవనం శంకుస్థాపన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, వివిధ అభివృద్ధి పనులు రేపటిలోగా పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ పి.సుగు ణాకర్‌రాజు, తహసీల్దార్ బి.రవీందర్, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలవిన్నపాలపై నిర్లక్ష్యం చూపొద్దు



**అధికారులను ఆదేశించిన కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** జిల్లావ్యాప్తంగా ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణిలో విన్నవించుకునే వినతులపై నిర్లక్ష్యం చూపకుండా పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. ప్రజలు పలు సమస్యలపై చేసుకున్న ధరఖాస్తుల పరిష్కారానికై అధికారులు చర్యలు తీసుకోవాలని, మరిపెడ పట్టణానికి చెందిన శనిగారపు ప్రేమలత ఇళ్ల నిర్మించుకుంటే ఇంటి నెంబర్ ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు ప్రాంతంలో భూదానభూమిలో రెవెన్యూ అధికారుల ద్వారా అక్రమ పట్టాలు పొంది గుట్టచుట్టు త్రవ్వకాలు జరుపుతున్నారని దానిని నిలుపుదల చేయాలని గ్రామస్థులు విన్నవించుకున్నారు. పట్టనంలో బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి స్కాలర్‌షిప్ ఇప్పించాలని, ఎం.స్వామి అనే వ్యక్తి గతంలో నర్సింహులపేట, మరిపెడ సాంఘికసంక్షేమ గురుకుల పాఠశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేయగా ఇప్పుడు ఉద్యోగం నుండి తొలగించారని తనకు న్యాయం చేయాలని కోరారు. బయ్యారం మండలంలోని కొత్తపెట గ్రామానికి చెందిన బి.వెంకటేశ్వర్లు రెండు సంవత్సరాల క్రితం మీసేవాలో తమ పిల్లల పేర్లను తన రేషన్‌కార్డులో నమోదుకు ధరఖాస్తు చేసుకున్నానని ఇప్పటిదాకా తమ పిల్లల పెర్లు రేషన్‌కార్డులో నమోదు చేయాలని దరఖాస్తులో కోరారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య**



**ములుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆర్‌బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2023 లో భాగంగా లీడ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, అడిసనల్ కలెక్టర్లు ఇలా త్రిపాఠి, వై.వి గణేష్‌లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆదాయంలో ఎంతో కొంత పొదుపు చేసుకోవాలని తెలిపారు. సైబర్ నేరగాళ్ల నుండి తప్పించుకోవాలంటే ఓటిపి లు, ఇతర లింకులు కానీ, ఫ్రీగా వచ్చే డబ్బులకు ఆశపడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మోసగాళ్ల బారిన పడితే వెంటనే 1930, 14448 టోల్ ఫ్రీ నెంబర్‌లను వాడాలని సూచించారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఈ నెల 13 నుండి 17 వరకు అన్ని బ్యాంకుల్లో క్యాంపులు నిర్వహించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె. రమాదేవి, ఎల్డీఎం రాజ్ కుమార్, జడ్పీ సీఈఓ ప్రసూనా రాణి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి, డిపిఓ వెంకయ్య, సిపిఓ ప్రకాష్, డిడబ్ల్యుఓ ప్రేమలత, డీఈఓ జి.పాణిని, బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, డిఎస్ఓ అరవింద్ కుమార్ రెడ్డి, డిఎం శ్రీరాములు, ఎస్సీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మీ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి...**

ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు ఇలా త్రిపాఠి, వై. వి గణేష్ లతో కలిసి ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 33 దరఖాస్తులు రాగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 15 కాగా, మిగిలినవి 18 దరఖాస్తులు రాగా ఆయా శాఖల అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# రోలర్‌తో రోడ్డు సదును

**దుమ్ము రాకుండా వాటర్ క్యూరింగ్**




**మంగపేట ఫిబ్రవరి13, ప్రభాతవార్త**

నాన్యత లేకుండా రోడ్డు పనులు అనే శీర్షికను వార్త పత్రికలో సోమవారం ప్రచురించడంతో వెంటనే స్పందించిన కాంట్రాక్టర్ ఉదయం రెండు వాటర్ ట్యాంకర్లు, రోడ్డు రోలర్ ఏర్పాటు చేశారు. పనులను వేగంగా చేపిస్తున్నారు. దీనిపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగపేట మండలంలోని కమలాపురం నుండి రాంనగర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి ఈపనుల్లో నాణ్యత లేదని, వార్ క్యూరింగ్ లేదని, రోడ్డు పర్యవేక్షణ కరువైందని దీనిని నిరశిస్తూ రైతులు రోడ్డు పనులు అడ్డుకున్నారు. ఈసమస్యపై వార్త పత్రికలో ప్రచురితం కావడంతో అధికారుల్లో, కాంట్రాక్టర్‌లో కదలిక మొదలైంది. రోడ్డు ప్రక్కన వైండింగ్ చేసే సమయంలో కొత్త కంకరను తెచ్చి పోశారు. ఎప్పటి కప్పుడు దూజర్‌తో చదును చేస్తున్నారు. రెండు వాటర్ ట్యాంకర్‌లను ఏర్పాటు చేసి దుమ్ము లేవకుండా వాటర్ క్యూరింగ్ చేస్తున్నారు. రైతులకు రోడ్డుకు సంబందించిన ఇబ్బందులు ఏమైనా ఉంటే తమకు చెప్తే వెంటనే దానిని పరిష్కరించి సమస్య లేకుండా చూస్తామని రోడ్డు పనులు చేపిస్తున్న సూర్‌వైజర్ తెలిపారు.

# నష్టపరిహారం కాదు.. నష్టం జరుగకుండా చూసుకోవాలి

**రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరు రంగారావు**



**మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు మంజురి చేయాల్సింది నష్టపరిహారం కాదని, నష్టం జరుగకుండా ముందస్తు చర్యలే మేలని ప్రజల సహకారం అందిస్తే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరు రంగారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశపు హాలులో విద్యుత్ నియంత్రణ మండలి సమీక్షలో విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు పాల్గొనగా విద్యుత్‌శాఖ అధికారుల సమక్షంలోనే ఆ శాఖ పనితీరును సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సృష్టిలో అన్నిటికంటే ప్రాణం విలువ అత్యంతం విలువైందని దానిని కాపాడు కోవాల్సిన బాధ్యత ఉందన్నారు. వినియోగ దారులకు వారి హక్కులు తెలియజేయ బద్దాయని ఆ హక్కులు కూడా ఈ విధంగా కాలపరిమితిలో ఎలా నిర్వహించాలో అధికారులు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగులందరు బాగా పనిచేస్తున్నారని వ్యక్తిగత ఆరోపణలు వారిపై రాలేదని అందుకు అభినందనీయం అన్నారు. ఒక లక్ష్యం నెరవేరాలంటే అంతర్గత సమార్థ్యం పెంచుకోవాలని వినియోగదారులు విద్యుత్‌బకాయిలు సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు ఎండి మనోహర్‌రాజు, బంగారు కృష్ణయ్య, శాఖ జిల్లా అధికారి నరేష్, సహాయ అధికారులు విజయ్,సునితాదేవి, డిఈఈలు, ఎఈలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలి

**టిపిసీసీ కార్యవర్గ సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు**

**చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూంలను మంజూరు చేసి పంపిణీ చేయాలని టిపిసీసీ కార్యవర్గ సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గంగ్ర సత్యనారాయణ రావు చేపట్టిన హత్ సే హత్ జోడో యాత్ర మండలంలోని జడల్‌పేట గ్రామ శివారు గాంధీనగర్, కుమ్మరిపల్లి, వరికోలుపల్లి, నైన్‌పాక, గోపాలపురం గ్రామాలలో సోమవారం సాగింది. వారివెంట మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మండల అధ్యక్షుడు తిరుపతి, నాయకులు రాజ కొమురయ్య, మధు వంశీ కృష్ణ, దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్, శ్రీనివాస్ నాయక్, మూల శంకర్ గౌడ్, గడ్డం కొమురయ్య, చిలుముల రాజమౌళి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలపై వచ్చిన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం పోతారం గ్రామం, తరిగొప్పుల మండలం నుంచి రైతు తిరుపతిరెడ్డి భూసమస్యపై దరఖాస్తులు చేసుకున్నామని దరఖాస్తు పరిష్కారం చేయాలని కోరారు. అలాగే జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలో 97మంది యశ్వంతాపూర్‌లో రెండుపడక గదుల ఇండ్లు నిర్మించి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారని, అలాగే పసరమడ్ల గ్రామం నిమ్మల నర్సింగరావు రేవతి అనే దంపతులు వారి భూమిని వేరేవారు అన్యాక్రాంతం చేశారని, తమ పేరుమీద మార్పుచేయాలని నిరసన వ్యక్తం చేసి దరఖాస్తు సమర్పించారన్నారు. రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం గ్రామానికిచెందిన గంగారపు సోమయ్య, వరలక్ష్మి తమ భూమిని అన్యాక్రాంతం చేశారని, విచారణ జరిపి రికార్డులు నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామం ఎల్లమ్మ



తమ భూమిని వేరేవారి పేరుమీద ఉందని, ప్రస్తుతం కబ్జాలో తామే ఉన్నామని విచారణ జరిపి భూమిని తమపేరిట బదలాయించాలని కోరినట్లు తెలిపారు. అధికంగా రెవెన్యూ భూసంబంధమైన విషయాలు, రెవెన్యూశాఖకు 48దరఖాస్తులు, ఇతర శాఖలు కలిపి మొత్తం 60దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. తమ పరిధిలో ఉన్న భూసమస్యలు పరిష్కరిస్తామని, కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలను కోర్టుద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో వసంత, డీఏవో వినోద్‌కుమార్, డీసీవో కిరణ్‌కుమార్, డీసీఎస్ రోజారాణి, ఎల్‌డీఎం శ్రీధర్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.